



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 234 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 1 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 234 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 1 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## కాంక్రీట్ గోడ కట్టాల్సిన చోట
# తూతూమంత్రంగా కట్టారు
### సింహాచలం బాధితులకు జగన్ పరామర్శ, సర్కారుపై ధ్వజం

- సింహాచలంలో గోడ కూలిన ఘటనపై మాజీ సీఎం జగన్ స్పందన
- ప్రభుత్వ నిర్లక్ష్యం, నాణ్యతలేని నిర్మాణం వల్లే దుర్ఘటన అని ఆరోపణ
- బాధిత కుటుంబాలకు పరామర్శ
- రూ. 25 లక్షల పరిహారం సరిపోదని, పెంచాలని డిమాండ్
- గత ఘటనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు




**పెన్ పవర్ డెస్క్:**సింహాచలంలో జరిగిన ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గోడ కూలి మరణిం చిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భం గా ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా చందనోత్సవం ఏర్పాట్లపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవ డం, అందులోనూ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉండటం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం చందనోత్సవానికి కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని, భక్తులకు సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన గోడ నిర్మాణంపై జగన్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. కేవలం ఆరు రోజుల క్రితం నిర్మాణం ప్రారంభించి, రెండు రోజుల క్రితమే పూర్తి చేసిన పది అడుగుల ఎత్తు, డెబ్బై అడుగుల పొడవున్న ఈ గోడ నిర్మాణానికి కనీసం టెండర్లు కూడా పిలవలేదని ఆరోపించారు. కాంక్రీట్‌తో నిర్మించాల్సిన గోడను ఫ్లైయాష్ ఇటుకలతో నాణ్యత లేకుండా కట్టారని విమర్శించారు. వర్షం పడుతుందని తెలిసి కూడా, కొత్తగా కట్టిన ఆ గోడ పక్కనే క్యూలైన్లు ఏర్పాటు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. "చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా ఎందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు? " అని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆలయాల్లో ఇలాంటి దారుణాలు జరగడం దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. గతంలో తిరుపతిలో వైకుంఠ ఏకాదశి నాడు జరిగిన తోపులాటలో ఆరుగురు మరణించారని, తిరుమల లడ్డూ ప్రసాదంపై రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేశారని, గోశాలలో గోవులు మరణించాయని, కాశినాయన గుడిని కూల్చివేశారని, శ్రీకూర్మం ఆలయంలో తాబేళ్లు మృతి చెందాయని, గోదావరి పుష్కరాల్లో 29 మంది మరణించారని ఆయన గుర్తు చేశారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకంటే అన్నింటిలోనూ చంద్రబాబు పాత్ర ఉందని, అందుకే ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ ఘటనలో కూడా తమపై నిందలు వేసే ప్రయత్నం చేశారని, కానీ గోడ తమ హయాంలో కాకుండా రెండు రోజుల క్రితమే కట్టిందని తేలిపోయిందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 25 లక్షల పరిహారం సరిపోదని, అది కూడా తాను వస్తున్నానని తెలిసి మొక్కుబడిగా ప్రకటించారని జగన్ విమర్శించారు. ప్రభుత్వ తప్పిదం స్పష్టంగా కనిపిస్తున్నందున పరిహారాన్ని

వివరాలు 2లో..

## అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని మోదీ శంకుస్థాపన

- మే 2న జరిగే ఈ కార్యక్రమానికి అందరూ తరలి రావాలని సీఎం పిలుపు
- పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామన్న చంద్రబాబునాయుడు
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించి రూ. 49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయనున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్‌ఏఐ, రైల్వేలకు సంబంధించిన మరో రూ. 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు, ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పది నెలల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

వివరాలు 2లో..

## దేవినేని కుమారుడి వివాహం.. హాజరైన తెలంగాణ సీఎం, మంత్రి లోకేశ్, ప్రముఖులు



**పెన్ పవర్ డెస్క్:**టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు నిహార్ పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. కంకిపాడులో జరిగిన ఈ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్, నారా భువనేశ్వరి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు,

వివరాలు 2లో..

## చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజలకి మరణాలు తప్పవు

- చంద్రబాబుపై మరోసారి విమర్శలు గుప్పించిన లక్ష్మీపార్వతి
- దేవుడి పేరుతో అన్యాయాలు చేస్తున్నారని లక్ష్మీపార్వతి మండిపాటు
- సింహాచలం ఘటన బాధాకరమని వ్యాఖ్య
- బాధితులకు కోటి చెప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**సింహాచలం దేవస్థానంలో జరిగిన ఘటన అత్యంత బాధాకరమని, దేవుడి పేరుతో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే కొందరి పాపాలు పరాకాష్టకు చేరుకున్నా యనిపిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీపార్వతి వ్యాఖ్యానించారు. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఇలాంటి అపశృతులు, బాధాకర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆమె అన్నారు. చంద్రబాబు తనను తాను

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలి




- సింహాచలం ఆలయం వద్ద ఏడుగురి మృతి ప్రభుత్వ వైఫల్యమేనన్న వెల్లంపల్లి
- చందనోత్సవ ఏర్పాట్లపై నిర్లక్ష్యం వహించారని మండిపాటు
- మంత్రులు అక్కడే ఉన్నా ఏర్పాట్లను పట్టించుకోలేదని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని వైసీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయన,

వివరాలు 2లో..

## నేను చావాలని కొంతమంది కోరుకుంటున్నారు: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

- నేను చనిపోవాలని నాతో పాటు ఉంటున్న కొందరు నాయకులు కోరుకుంటున్నారు: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి సంచలన వ్యాఖ్యలు
- నేను పోతే ఉపఎన్నిక వస్తుందని ఆశపడుతున్నారని బొలిశెట్టి మండిపాటు
- కూటమిలోని మూడు పార్టీలు ఇచ్చిన మ్యాండేట్ తోనే తాను గెలిచానని వ్యాఖ్య
- టీడీపీలో తాను ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టలేదన్న జనసేన ఎమ్మెల్యే



**పెన్ పవర్ డెస్క్:**జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోవాలని కొంతమంది కోరుకుంటున్నారని అన్నారు. తాను చనిపోతే బాగుండని.. తనతో ఉన్నవాళ్లే కోరుకుంటున్నారని అన్నారు బొలిశెట్టి. ఉపఎన్నికలు వస్తే కొంతమంది ఎమ్మెల్యే కావాలని అనుకుంటున్నారని అన్నారు. తాను చనిపోయాక ఎమ్మెల్యే కావాలని అనుకుంటే పర్లేదు కానీ.. బతికుండగానే చనిపోవాలని కోరుకోవడం ఏంటని

వివరాలు 2లో..

## ఏపీసీసీ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి... షర్మిలకు వ్యతిరేకంగా నినాదాలు

- పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మోదీపై షర్మిల విమర్శలు
- విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయం ముట్టడికి బీజేపీ శ్రేణుల యత్నం
- బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం



**పెన్ పవర్ డెస్క్:**విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రి

వివరాలు 2లో..

## గోడ కూలుతుందని ఎవరూ అనుకోలేదు... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం



- సింహాచలం ఆలయం వద్ద గోడకూలి ఏడుగురి మృతి
- తాము దర్శనం చేసుకుని వచ్చాక గోడ కూలిన ప్రమాదం గురించి తెలిసిందన్న అనిత
- అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో కూడా తాము ఇక్కడే ఉన్నామని వెల్లడి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం సందర్భంగా తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. హోంమంత్రి వంగలపూడి

## హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు... స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న సీపీఐ నారాయణ

- హైదరాబాద్‌లో అందాల పోటీల నిర్వహణపై నారాయణ మండిపాటు
- స్త్రీ జాతిని అవమానిస్తున్నారని ఆగ్రహం
- మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచన

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో అందాల పోటీలు నిర్వహించనుండటంపై సీపీఐ నేత నారాయణ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుపతి జిల్లా గూడూరులో తన మేనకోడలికి చెందిన ఓ వాణిజ్య సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన, ఈ విషయంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి



వివరాలు 2లో..

## జనాభా లెక్కల్లోనే
# కులగణన
### కేంద్రం సంచలన నిర్ణయం..

- కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- వచ్చే జనాభా లెక్కల్లో కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం
- కేంద్ర కేబినెట్ భేటీ అనంతరం ప్రకటన
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్విని వైష్ణవ్
- కాంగ్రెస్ సర్వేల్లో పారదర్శకత లోపించిందని విమర్శ




వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# అయ్యయ్యో అప్పన్న మమ్మల్ని క్షమించు

## సింహాచలం గోడ కూలిన ఘటన

## భక్తి మార్గంలో భద్రతా విఫలం!

## వివరణాత్మక విశ్లేషణ -ప్రత్యేక నివేదిక

**ఘటన నేపథ్యం:**
శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవం విశాఖపట్నం జిల్లా సింహాచల క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగే ప్రధాన ఉత్సవం. వేలాది మంది భక్తులు ఈ ప్రత్యేక సందర్భంలో స్వామివారి నిజరూప దర్శనం కోసం వస్తారు. ప్రతి సంవత్సరం భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటవుతాయి. కానీ ఈ ఏడాది ఘోరమైన ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి సమయంలో క్యూలైన్‌పై ఉన్న సిమెంట్ గోడ కూలి ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు.

**వర్షం మాత్రమే కారణమా?**
అధికారులు వర్షం కారణంగా గోడ కూలిందని తెలిపారు. అయితే ఇది వాస్తవిక స్పష్టతను ఇవ్వని వివరణ. ఓ ఆలయం వద్ద వేలాది మంది సమకూరే సందర్భంలో, తాత్కాలిక నిర్మాణాలపై గట్టి పర్యవేక్షణ ఉండాలి. గోడ కూలిన ప్రాంతం షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని రూ.300 టికెట్ క్యూలైన్. ఇది అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఎందుకు తట్టుకోలేకపోయింది? నిర్మాణ నాణ్యతపై అనుమానాలు నెలకొన్నాయి. ఈ గోడలు తాత్కాలిక నిర్మాణమా? లేక శాశ్వత భద్రతా గోడలుగా రూపొందించబడిందా? దీనిపై ఇప్పటికీ స్పష్టత లేదు.

**భద్రతా విభాగాల మధ్య సమన్వయం లోపించిందా?**
ఈ తరహా ఉత్సవాల సమయంలో ఆర్టీసీ, పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య, దేవాదాయ శాఖల మధ్య సమన్వయం అత్యవసరం. కానీ ఈ ఘటనలో స్పష్టంగా కనిపించిందేమంటే ౦ సమన్వయ లోపం. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా, భారీ వర్ష సూచనలు ఉన్నప్పటికీ అనేక విభాగాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శలు వస్తున్నాయి. క్యూలైన్లు భద్రంగా ఉన్నాయా? తాత్కాలిక షెడ్లు నీరు మింగేలా ఉన్నాయా? దీనిపై ముందస్తు తనిఖీలు జరిగాయా? అన్నదిపై స్పష్టత లేదంటే, అది యంత్రాంగ వైఫల్యం అని స్పష్టమవుతుంది.

**నిర్మాణాల వెనుక రాజకీయ ప్రాబల్యం?**
ఈ ఘటనలో మరొక కీలక కోణం ౦ నిర్మాణాల నాణ్యత. ఆలయ పరిసరాల్లోని సదుపాయాల పనులు టెండర్లు, కాంట్రాక్టుల ఆధారంగా జరిగే సమయం. రాజకీయ మద్దతుతో కొన్ని కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ గోడ నిర్మాణం ఎప్పుడు జరిగిందో, ఎవరిచ్చిన టెండర్‌లో జరిగిందో.... ఇప్పటిదాకా అధికార నివేదికల్లో స్పష్టంగా వెల్లడించలేదు. దీనిపై స్వతంత్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

**ప్రభుత్వ చర్యలు - స్పందన సరిపోతుందా?**
హోంమంత్రి వంగలపూడి అనిత, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సంఘటనను విచారించారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. కానీ కేవలం స్పందన సరిపోదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని:
అన్ని పుణ్యక్షేత్రాలలో భద్రతా ప్రణాళికలపై సమీక్ష అవసరం
తాత్కాలిక నిర్మాణాలపై నాణ్యత తనిఖీలు తప్పనిసరి చేయాలి..
భద్రతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి
ఉత్సవాల ముందు పబ్లిక్ సేఫ్టీ ఆడిట్ విధిగా అమలు చేయాలి

**సింహాచలం దుర్ఘటన - భక్తి మీద భారం వేసిన నిస్సహాయత :**
ఈ ఘటన మనకు తేటతెల్లం చేసిన నిజం ఏమిటంటే ౦ భక్తుల శ్రద్ధకు పాలకులు, అధికారులు తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో భారీ సమాహారాలు జరుగుతున్నా, భద్రత విషయంలో నిర్లక్ష్యం ప్రాణాల నష్టానికి దారితీస్తోంది. ప్రతి భక్తుడి జీవితం విలువైనది. ఒక్క అపశ్రుతి సమస్త ఉత్సవం దుఃఖకరంగా మిగలేలా చేస్తుంది.

**చివరిగా :** సింహాచలం ఘటన అత్యంత దురదృష్టకరం. కానీ ఇది ఒక హెచ్చరిక. ఇప్పుడు అయినా ప్రభుత్వ యంత్రాంగం నిద్రలేచి, భద్రతా వ్యవస్థను పునఃపరిశీలించాలి. ప్రాణనష్టం జరిగిన తర్వాత స్పందించడంకంటే, ప్రాణాలు పోకుండా ముందే చర్యలు తీసుకోవడమే నిజమైన పాలన పరిపక్వతకు అద్దం పడుతుంది.

## గోడ కూలుతుందని ఎవరూ అనుకోలేదు... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి
అనిత స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించడంతో పాటు మృతుల కుటుంబాలకు భారీ పరిహారాన్ని ప్రకటించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు మరణించారని, వారిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారని ఆమె తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చందనోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ముందుగానే అంచనా వేసి, అందుకు తగిన ఏర్పాట్లు చేశామని, తాను కూడా రెండు రోజుల క్రితం ఏర్పాట్లను పరిశీలించానని అనిత చెప్పారు. "ఇది ఊహించని ఘటన. గోడ కూలుతుందని ఎవరూ ఊహించలేరు. అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో మేం కూడా ఇక్కడే ఉన్నాం, దర్శనం చేసుకుని బయటకు వచ్చాక ప్రమాదం గురించి తెలిసింది. వెంటనే ఇక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నాం. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదు" అని తెలిపారు.గోడ కూలిన ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరుపుతామని హోంమంత్రి స్పష్టం చేశారు. కూలిన గోడ నిర్మాణం ఎప్పుడు జరిగింది? కాంట్రాక్టర్ ఎవరు? నిర్మాణంలో నాణ్యతా లోపాలున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు ఉంటుందన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.మరోవైపు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింహాచలం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. గోడ కూలిన ఘటనపై లోతైన విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, బాధితుల కుటుంబాల్లో అర్హులైన వారికి దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగావకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# కార్మిక హక్కుల కోసం సాగిన పోరాట ఫలితం: మే డే

**2025 నాటి థీమ్: "సురక్షితమైన, ఆరోగ్యకరమైన పనికి అనుకూల వాతావరణం"**

మే 1, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాలను, విజయాలను, మరియు వారి హక్కుల సాధనకు జరిగిన ఉద్యమాలను స్మరించుకునే ప్రత్యేకమైన రోజు. ఈ ఏడాది థీమ్, డిజిటలైజేషన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతల ప్రభావాన్ని, పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యంపై విశ్లేషిస్తుంది.

**మే డే చరిత్ర - పోరాటం నుండి గుర్తింపు వరకు:**
1886 మే 1న అమెరికాలో కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారు. చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్ లో జరిగిన నిరసన హింసాత్మకంగా మారి పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ఆధారంగా 1889లో అంతర్జాతీయ సోషలిస్టు కాన్ఫరెన్స్, మే 1న 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవం'గా ప్రకటించింది.

**అంతు లేని శ్రమదోపిడి నుంచి ఐక్యతకు**
పారిశ్రామిక విప్లవం అనంతరం కార్మికుల జీవితాలు శ్రమభారంతో నిండిపోయాయి. వారు అతి తక్కువ వేతనానికి అత్యధిక పనివేళలు నిర్వహించాల్సిన పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు."మహిళలు, పిల్లలు" దోపిడీకి గురయ్యారు. ఆరోగ్యానికి హానికరమైన పరిస్థితుల్లో, తక్కువ వేతనాలకు ఎక్కువ గంటల పని చేయాల్సి వచ్చేది. 1845లో 16 గంటల పని గంటలను 10కి తగ్గించాలన్న డిమాండ్‌తో మహిళా కార్మికులు మొదటి సమ్మె చేపట్టారు. ఈ దశలో న్యూయార్క్, 1857లో బట్టల మిల్లుల్లో పనిచేసే మహిళలు సమ్మె చేసి విజయాన్ని సాధించారు. 1908లో, 15 వేలమంది మహిళలు సమాన వేతనం, తక్కువ పనిగంటలు, ఓటుహక్కు కోసం ప్రదర్శన చేపట్టారు. ఇది 1911లో మొదటి అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి దారి తీసింది.

**అంతర్జాతీయ ఐక్యత - వర్కింగ్ మెన్స్ అసోసియేషన్:**
1864లో లండన్‌లో కార్మిక ప్రతినిధులు 'ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్'ను స్థాపించారు. కార్ల్ మార్క్స్ నేతృత్వంలోని ఈ సంఘం కార్మికుల హక్కులకు అంతర్జాతీయ స్థాయిలో వేదికగా మారింది.

**భారతదేశంలో మే డే ప్రవేశం**
భారతదేశంలో మే డేకు ప్రాముఖ్యత 1923లో మొదలైంది. అప్పటి నుంచి కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు ఈ దినాన్ని ఉద్యమాల వేదికగా ఉపయోగించుకుంటున్నాయి. ట్రేడ్ యూనియన్ల పోరాటాలు ప్రధానంగా వేతనాల పెంపు, పని పరిస్థితుల మెరుగుదల, హక్కుల కోసం సాగుతూనే ఉన్నాయి.
భారతదేశంలో ఈ దినోత్సవం 1923లో చెన్నైలో మొదటిసారిగా జరుపబడింది.

**భారతదేశంలో అంబేద్కర్ పాత్ర:**
డా. బి.ఆర్. అంబేద్కర్ 1936లో కార్మికుల కోసమే ప్రత్యేకంగా 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' స్థాపించారు. ఈ పార్టీ 1937లో జరిగిన ఎన్నికల్లో 14 స్థానాల్లో విజయం సాధించి కార్మికుల సమస్యలపై విస్తృతంగా పోరాటం చేసింది.




**పనిగంటలు ఎందుకు తగ్గించారంటే:**
1942 నవంబర్ 27న, ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తొలిసారి పనిగంటలను 12 నుంచి 8కి తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశం మీద 1945 నవంబర్ 27, 28 తేదీల్లో జరిగిన ఏడవ కార్మిక సదస్సులో సమగ్రంగా చర్చించగా, వారానికి 48 గంటల పని విధానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.
ఈ సదస్సులో కేంద్ర, ప్రావిన్షియల్ ప్రభుత్వాలు, యాజమాన్య సంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అధిక పనిగంటలు కార్మికుల వ్యక్తిగత జీవితానికి తీవ్రమైన భారం కలిగిస్తున్నాయని, శారీరక, మానసిక శ్రమ పెరుగుతోందని కార్మిక శాఖ తమ మెమోరాండంలో స్పష్టంచేసింది. వ్యక్తిగత అభివృద్ధికి, కుటుంబ జీవనానికి అవసరమైన సమయాన్ని కార్మికులకు కల్పించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.
రెండో ప్రపంచ యుద్ధ సమయంలో కార్మికులు తీవ్రమైన ఒత్తిడికి లోనైన నేపథ్యంలో, వారి శ్రామిక హక్కులను పరిరక్షించేందుకు ఇదే సరైన సమయమని భావించారు. తక్కువ పనిగంటల అమలుతో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సూచించారు. పనిగంటలు తగ్గించినా, వేతనాల్లో తగ్గింపులు చేయరాదని, అంతేగాక డి.ఏ. (దినసరి భత్యం) కూడా ధరల తగ్గుదల జరిగితే తప్ప తగ్గించరాదని మెమోరాండంలో స్పష్టం చేశారు.

**పని హక్కుల ఫ్రేమ్‌వర్క్‌లో ఐఎల్ఓ పాత్ర:**
కార్మికుల హక్కులు, భద్రత, మరియు శ్రేయస్సు పరిరక్షణకు అంతర్జాతీయ స్థాయిలో మార్గదర్శకుడిగా వ్యవహరిస్తున్న సంస్థగా అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ ) నిలుస్తోంది. ఈ సంస్థ ప్రాథమికంగా సమానత్వం, స్వచ్ఛంద సమాఖ్య స్వేచ్ఛ, శ్రామిక హింస నుండి రక్షణ వంటి మూల సూత్రాల ఆధారంగా పని హక్కుల ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మిస్తోంది.
గత ఏడాది జూన్ 2024లో జరిగిన అంతర్జాతీయ కార్మిక సదస్సు లో, ఐఎల్ఓ తన ప్రాథమిక పనినీతి సూత్రాల్లో కీలకమైన అంశాన్ని చేర్చింది "సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణం". ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులకు గణనీయమైన మైలురాయిగా నిలిచింది.
ఈ పరిణామం ద్వారా, పనివాతావరణం తగిన రక్షణ కల్పించేది కాకుండా, అది ఉద్యోగుల ఆరోగ్యాన్ని, మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తుందని ఐఎల్ఓ స్పష్టంచేసింది. శ్రమపై ఆధారపడి ఉండే రంగాలలో ముఖ్యంగా నిర్మాణం, మైనింగ్, వ్యవసాయం వంటి విభాగాలలో ఈ ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నట్లు సూచించింది.
ఈ నేపథ్యంలో, 2025 మే డే థీమ్ "సురక్షితమైన, ఆరోగ్యకరమైన పనికి అనుకూల వాతావరణం" ఐఎల్ఓ తీర్మానానికి అనుగుణంగా, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు మరింత దృష్టిని తీసుకువచ్చింది.

**2025 థీమ్ డిజిటలైజేషన్ %డ% ఏఐప్రభావం:**
ఈ ఏడాది ఐఎల్ఓ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్) థీమ్: "సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణం". ఇందులో డిజిటలైజేషన్, ఏఐ, రోబోటిక్స్, అన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్ (యుఎవి లు) వంటి సాంకేతికతలు ఎలా పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయో విశ్లేషిస్తున్నారు. బిగ్ డేటా, స్మార్ట్ సిస్టమ్స్, మరియు ఆటోమేషన్ వలన ఉద్యోగుల పని పద్ధతులు మారుతున్నాయి. వీటిని సానుకూల దృక్పథంతో ఉపయోగిస్తే కార్మికులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించవచ్చని భావిస్తున్నారు.

**భవిష్యత్ దిశ - ప్రభుత్వాల, యాజమాన్యాల బాధ్యత:**
విధానపరంగా, ప్రభుత్వాలు, యజమానులు, కార్మిక సంఘాలు కలిసి ఈ సాంకేతిక యుగంలో ఉద్యోగ భద్రత, ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మైనింగ్, నిర్మాణం, వ్యవసాయ రంగాల్లో మరింత దృష్టి అవసరం.

**మే డే ఒక రోజు కాదు, ఒక ఉద్యమం:**
ప్రపంచంలోని అనేక దేశాల్లో మే డే రోజున ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు మూసివేస్తారు. ర్యాలీలు, ప్రదర్శనలు, నిరసనలు నిర్వహిస్తారు. ఇది కేవలం సెలవు దినం కాదు - ఇది కార్మికుల హక్కుల చిహ్నం, వారి శ్రమకు గౌరవ సూచకం.



ప్రొఫెసర్ శ్రీగౌరి కోసూరి,
సవిత స్కూల్ ఆఫ్ లా,
సవిత యూనివర్సిటీ, చెన్నై

## అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని మోదీ శంకుస్థాపన

- మొదటి పేజీ తరువాయి
పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని, విశాఖలో టీసీఎస్, వేగంగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం, శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5 వేల కోట్ల పెట్టుబడి వంటివి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని సీఎం పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ఎన్డీఏ లక్ష్యమని, స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.
గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసిందని, రైతుల త్యాగాలను వృధా చేసిందని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల సహకారంతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ రాజధానుల గురించి గర్వంగా చెప్పుకున్నట్లే "మా అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు.
కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, వారిని అన్ని విధాలా గుర్తిస్తామని, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని సీఎం భరోసా ఇచ్చారు. వచ్చే నెలలో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ప్రకటించారు.

**సింహాచలం ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి**
సింహాచలంలో ప్రహరీ గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను సంఘటనా స్థలానికి వెళ్తే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు సూచించడంతో అమరావతి నుంచే పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. మంత్రులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని చెప్పారు. తాను ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని ఘటన అనంతర పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

## పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలి

- మొదటి పేజీ తరువాయి
ఈ దుర్ఘటనకు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. చందనోత్సవానికి లక్షలాదిగా భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరించిందని వెల్లంపల్లి అన్నారు. నాసిరకం పనుల వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. సమీక్షా సమావేశాల్లో పాసుల పంపిణీపై చర్చించారే తప్ప, భక్తుల భద్రత, సౌకర్యాలపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. మంత్రులు అక్కడే ఉన్నా ఏర్పాట్లను పట్టించుకోలేదని, కనీసం టాయిలెట్ సౌకర్యం కూడా కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాటను ప్రస్తావిస్తూ, వరుస ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు.
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఆలయాల్లో జరుగుతున్న అపచారాలపై మాట్లాడాలని కోరారు. ఘటనలపై కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం సరికాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడొద్దని హెచ్చరించారు.

## ఏపీసీసీ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి... షర్మిలకు వ్యతిరేకంగా నినాదాలు

- మొదటి పేజీ తరువాయి
నరేంద్ర మోదీని ఉద్దేశించి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ కార్యాలయాన్ని బీజేపీ శ్రేణులు ముట్టడించే ప్రయత్నం చేశాయి. షర్మిల వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.
దీనికి ప్రతిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కొందరు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి చేశారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కొందరు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు సకాలంలో స్పందించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.
పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో షర్మిల మాట్లాడుతూ... దేశ నిఘా వ్యవస్థలు ప్రధాని మోదీ కోసం పనిచేస్తున్నాయని, ఈ దాడికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## కాంక్రీట్ గోడ కట్టాల్సిన చోట తూతూమంత్రంగా కట్టారు

- మొదటి పేజీ తరువాయి
గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం పరిహారం ప్రకటించడమే కాకుండా, ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ప్రభుత్వానికి హితవు పలికారు.

## జనాభా లెక్కల్లోనే కులగణన

- మొదటి పేజీ తరువాయి
**పెన్ పవర్ డెస్క్:**భారతదేశంలో జనం ఎంత మంది.. ఆ జనంలో ఏ కులం వాళ్లు ఎంత మంది ఉన్నారు.. ఈ విషయాలు అన్నింటినీ త్వరలోనే తేల్చేస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. 2025, ఏప్రిల్ 30వ తేదీ మధ్యాహ్నం.. ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీ లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారాయన. త్వరలోనే జనాభా లెక్కలు జరగబోతుందని.. అందులోనే కుల గణన కూడా చేయనున్నట్లు స్పష్టం చేశారాయన. కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారాయన.బుధవారం ( ఏప్రిల్ 30 ) జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ మేరకు సంచలన నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్ కు ఎట్టకేలకు ఓకే చెప్పింది కేంద్ర ప్రభుత్వం. కులగణన పేరుతో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ సర్వే చేయించిందని.. ఆయా రాష్ట్రాల సర్వేలో పారదర్శకత లేదని అన్నారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. కులాల అసలు సంఖ్య జనాభా లెక్కల్లో తేలుతుందని అన్నారు. భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా లెక్కలు తీశారు. ఆ తర్వాత పదేళ్లకు అంటే.. 2021లో మళ్లీ జన గణన జరగాల్సి ఉంది. ఆ సమయంలో కరోనా రావటంతో వాయిదా వేశారు. 2025లో జనాభా లెక్కలు లెక్కించాల్సి ఉంది. ఈ క్రమంలోనే జనాభా లెక్కల్లోనే కుల గణన చేపట్టాలని.. ఏ కులం వాళ్లు ఎంత మంది ఉన్నారో తీసుకోవాలంటూ.. కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ వస్తుంది. కాంగ్రెస్ డిమాండ్ కు అనుగుణంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే కుల గణన చేపట్టారు. ఈ రిపోర్ట్ ఆమోదించాలని కేంద్రానికి పంపించారు. దేశ వ్యాప్తంగా జన గణనతోపాటు.. కుల గణన చేపట్టాలన్న కాంగ్రెస్ డిమాండ్ కు.. ఇప్పుడు కేంద్రం ఓకే చెప్పింది. జన గణన ఎప్పుడు చేపడితే అప్పుడు.. అదే డేటాలో.. కుల గణన కూడా ఉంటుందని వెల్లడించింది కేంద్ర ప్రభుత్వం.

## దేవినేని కుమారుడి వివాహం.. హాజరైన తెలంగాణ సీఎం, మంత్రి లోకేశ్, ప్రముఖులు

- మొదటి పేజీ తరువాయి
సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణతో పాటు ఏపీ, తెలంగాణకు చెందిన పలువురు ముఖ్య నేతలు హాజర య్యారు. ఇక, తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి విజయవాడ వెళ్లిన సీఎం రేవంత్‌కు హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి స్వాగతం పలికారు. మంత్రి లోకేశ్, సీఎం రేవంత్ రెడ్డి కలిసి వివాహ వేడుక వద్దకు చేరుకుని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పేదలకు అండ ఎర్రజెండా

## సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ








**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 30**

నిరంతరం ప్రజల కోసం, వారి సమస్యల కోసం పేద మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వారి వెంట ఉండి ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల కోసం ప్రజలకు అండగా ఉండి నిత్యం పోరాటాలు చేసే పార్టీ ఎర్రజెండా ఒక్కటేనని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. చంద్రశేఖరపురం పట్టణంలోని బెల్లంకొండ కాలేజీలో మండల 6వ మహాసభ కామ్రేడ్ సవరం రమేష్, ఎస్ కే వై మౌలాలి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ హాజరై మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ అనేక పోరాటాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ కి ఉందని, సిపిఐ 100 సంవత్సరాల పూర్తి చేసుకోబోతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ కొనియాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఓట్ల కోసం అనేక హామీలను ఇచ్చి, సుమారు 11 నెలలు కావస్తున్న ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యపట్టారు. వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచాలని కోరారు. సిపిఐ పేదల కోసం, భూముల కోసం, భుక్తి విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ మన సీపీఐ పార్టీ అని తెలిపారు. ఎర్రజెండా అంటే దోపిడీదారులకు పేదలను అణిచివేసేవారికి గుండెల్లో రైళ్లు పరిగెడతాయని పేర్కొన్నారు. భూమిలేని నిరుపేదలకు భూమి కావాలన్నా, ఇళ్ల స్థలాల కోసం, రేషన్ కార్డుల కోసం, ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటూ ప్రజల కోసం అనేక పోరాటాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. సిపిఐ పార్టీ శాఖ మండల నియోజకవర్గ మహాసభ లను పూర్తి చేసుకొని జిల్లా మహాసభలు జూన్ లో జరుగుతాయని, అలాగే 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయని జయప్రదం చేయటానికి యావత్ ప్రజానీకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ సిఎస్పురం మండలంలో వేల ఎకరాల భూములు ఉన్నాయి కానీ వాటిని భూస్వాములు పేదలకు దక్కకుండా అనుభవిస్తున్నారని వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు భూములు ఇవ్వాలని సిపిఐ అనేక సంవత్సరాల నుండి పోరాటాలు నిర్వహిస్తుందని, పోరాటాలలో ప్రజలు ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే కనిగిరి నియోజకవర్గ మహాసభ మే 28వ తేదీ సిఎస్పురం లో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. ప్రభాకర్, సిఎస్పురం మండల కార్యదర్శి ఎస్కేవై పెద్ద మస్తాన్, సహాయ కార్యదర్శి రమేష్, నరసింహులు, వెంకట కొండయ్య మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

**నూతన సమితి ఎన్నిక:** అనంతరం సిఎస్పురం నూతన మండల కార్యదర్శిగా ఎస్ కే వై పెద్ద మస్తాన్, సహాయ కార్యదర్శులుగా నరసింహులు, ఎస్ కే వై మౌలాలి, సిఎస్పురం టౌన్ కార్యదర్శిగా సవరం రమేష్, సహాయ కార్యదర్శిగా ఎస్కే నాయబ్ రసూల్ ను ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ నారాయణ తెలిపారు.

# పెన్ పవర్ ప్రకాశం

# స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయం

## రైతు బజార్ పరిశీలన పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలి

## రైతు బజార్ వద్ద బోర్డుపై కూరగాయల ధరల పరిశీలన

## అధిక ధరలకు అమ్మినచో చర్యలు -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు










**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30:**

కందుకూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలో రైతు బజార్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 13.28 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి బుధవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజా సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా వ్యాపించే అంటు వ్యాధులను నివారించడానికి, పట్టణ ప్రగతిలో భాగంగా టాయిలెట్స్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. పట్టణంలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి పబ్లిక్? టాయ్?లెట్స్? నిర్మిస్తామన్నారు.ప్రజలు ఈ టాయిలెట్స్ ను ఉపయోగించుకుని బహిరంగ మల, మూత్ర విసర్జనకు స్వస్తి పలకాలని, స్వచ్ఛ కందుకూరు కు సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ముందుగా పబ్లిక్ టాయిలెట్స్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి కాంట్రాక్టర్ పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతు బజార్ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత పరిశీలించారు. రైతు బజార్ లోని బోర్డుపై ఉన్న కూరగాయల ధరలను పరిశీలించి, ప్రజల వద్దకు వెళ్లి ధరలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలను అధిక ధరలకు అమ్మినచో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, బిజెపి నాయకులు వరప్రసాద్, జొన్నాదుల రాఘవులు, టిడిపి నాయకులు తలతోటి మస్తాన్, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ నజీర్, అత్తంటి శ్రీహరి నాయుడు, వడ్డెళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, రావూరి రామకోటయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, పొడపాటి నాగేశ్వరరావు,ముచ్చు వేణు, చదలవాడ ఇమ్మానియేల్, చేవూరు రమేష్,చనమాల శ్రీధర్, షేక్ మూసా, పులి నాగరాజు, గుమ్మా శివ, అత్తంటి శివకృష్ణ, చక్కా కేశవ, రాజా, జియావుద్దీన్, శ్యామ్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో టెన్త్ ఉత్తీర్ణత శాతం తగ్గటంపై ఉపాధ్యాయుల నుంచి సంజాయిషీ కోరిన డీఈవో

## డీఈవో కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఒంగోలు తరలి వెళ్లిన ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు.

## డిఇఓ అత్యవసర పనిపై విజయవాడకు వెళ్లవలసి రావడంతో ఉపాధ్యాయుల నుంచి సంజాయిషీ పత్రాలు తీసుకున్న ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్.

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 30**

కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ లో ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల శాతం పూర్తిగా పడిపోవడంతో అందుకు గల కారణాలను వివరిస్తూ సంజాయిషీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులను కోరినట్లుగా తెలిసింది .ఆ మేరకు ఉపాధ్యాయులు బుధవారం ఒంగోలుకు తరలి వెళ్లారు .గత మార్చిలో నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ నుంచి 144 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు .అయితే వారిలో కేవలం 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ,84 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. వారిలో దాదాపు 80 మంది గణితం పరీక్షలో ఫెయిల్ అయ్యారని తెలిసింది .దీనితో ఆ పాఠశాలకు కేవలం 39 శాతం మాత్రమే ఉత్తీర్ణత శాతం లభించింది. దీనితో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దల నుంచి పాఠశాల పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. అంతేకాక పాఠశాలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని పాఠశాల నిర్వహకులపై ఆరోపణలు గుప్పుమన్నాయి. హాజరు శాతం తగ్గిన పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ ఇచ్చేందుకు ఒక్కొక్కరి నుంచి 2000 రూపాయలు వసూలు జరిగినట్లుగా కూడా ఆరోపణలు వచ్చాయి. సదరు ఆరోపణలు ప్రసారమాధ్యమాల్లో హల్చల్ చేశాయి .ప్రభుత్వ హైస్కూల్లో ఉపాధ్యాయుల పనితీరు కొ కుంటుపడిన విద్య బోధన, జరుగుతున్న అవినీతి అక్రమాలపై కొందరు లిఖిత పూర్వకంగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఆధారాలతో తెలియజేసినట్లుగా సమాచారం. కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కొర్ర కాశయ్య కు బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన గత ఏడాదిగా పాఠశాల నిర్వహణ బాధ్యతను మరో సీనియర్ ఉపాధ్యాయునికి అప్పగించి, అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి పర్యవేక్షణ చేస్తూ వెళ్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు చక్కని విద్యాబోధన చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవలసిన కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించవలసిన విద్యాబోధనకు బదులుగా , స్వార్థ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపణలు బహిరంగ వినిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బు వసూలు చేయడమే కాకుండా విద్యార్థుల కొరకు ప్రభుత్వం సరఫరా చేసిన నోటు పుస్తకాలు, బ్యాగులు తదితర వాటిని రహస్యంగా తరలించుకుని వెళ్లారనే ఆరోపణలు కూడా గుప్పుమంటున్నాయి.




కొమరోలు ప్రభుత్వ హైస్కూలు విద్యానిలయానికి బదులుగా కలెక్షన్ హై స్కూల్ గా మారిపోయిందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో ఉత్తీర్ణత శాతం గతానికి భిన్నంగా పూర్తిగా పడిపోవడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ బుధవారం ఒంగోలుకు రావలసిందిగా ఆదేశించారని తెలిసింది .ఆ మేరకు పలువురు ఉపాధ్యాయులు బుధవారం ఒంగోలు తరలి వెళ్లారని ,అయితే జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ అత్యవసర పనిపై విజయవాడకు వెళ్ళవలసి రావటంతో కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించవలసిందిగా ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర కు డీఈఓ బాధ్యతలు అప్పగించారని తెలిసింది .ఆ మేరకు ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో టెన్త్ పరీక్ష ఫలితాలు తీవ్రంగా దిగజారి పోవడానికి గల కారణాలను తెలుపవలసిందిగా కోరారు .అందుకు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఒకే పేపర్ పై సంజాయిషీ రాసి ఇవ్వగా, సదురు సంజాయిషి పత్రాన్ని తిరస్కరించిన చంద్రమౌళీశ్వర్ సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు ఫలితాలు తగ్గటానికి గల కారణాలను వివరిస్తూ సంజాయిషీ రాసి ఇవ్వాలని ఆదేశించగా, ఆ మేరకు సమావేశానికి హాజరైన సబ్జెక్టు ఉపాధ్యాయులందరూ తమ సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలతో పాటు పర్సంటేజీ తగ్గడానికి గల కారణాలను వివరిస్తూ సంజాయిషీ వ్రాసి ఇచ్చారని తెలిసింది .అయితే కొంతమంది ఉపాధ్యాయులు అనారోగ్యాల కారణంగా ,మరి కొంతమంది వేసవి సెలవులు సెలవుల్లో దూర ప్రాంతాలకు వెళ్ళటం, మరి కొంతమంది ఉపాధ్యాయులు సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నందువల్ల ఒంగోలు కు వెళ్లలేకపోయినట్లుగా తెలిసింది .ఇక హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కొర్ర కాశయ్య ఏప్రిల్ 30 తేదీన పదవి విరమణ చేశారు. ఆ కారణంగా జరిగిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్నందువల్ల తాను బుధవారం ఒంగోలుకు రాలేకపోతున్నట్లుగా ఆయన డి ఈ ఓ కు సమాచారం ఇచ్చినట్టుగా తెలిసింది. ఉపాధ్యాయులు రాసి ఇచ్చిన సంజాయిషీ తో జిల్లా విద్యాశాఖ అధికారి సంతృప్తి చెందుతారా ?లేక అసంతృప్తి వ్యక్తం చేసి ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా? అనే చర్చ బలంగా సాగుతున్నది. తమ పిల్లలను అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు స్కూళ్లలో చేర్పించలేక కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో చేర్పించామని, ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా తీర్చిదిద్ది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా కృషి చేసినందువల్ల తాము తమ చిన్నారులందరినీ ప్రభుత్వ హైస్కూల్లో చేర్పించామని పలువురు తల్లిదండ్రులు చెబుతున్నారు. అయితే తమ చిన్నారులు పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీనులై భవిష్యత్తు విద్య వైపు వెళ్తారని ఎన్నో కలలు కన్నామని, అయితే ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించకపోవడంతో తమ చిన్నారులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో ఫెయిల్ అయ్యారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ వాపోయారు. ఏడాదిపాటు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు తమ విద్యార్థులు సబ్జెక్టుకు 35 మార్కులు కూడ తెచ్చుకోలేకపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హైస్కూల్ ను నమ్ముకున్న తమకు మంచి గుణపాఠం జరిగిందని పలువురు వాపోయారు. కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ కు గొప్ప చరిత్ర ఉన్నదని గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంగా పనిచేసి పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని, ఆ కారణంగా ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు గొప్ప చదువులు వైపు వెళ్లి ఉన్నత స్థాయిలో ఉన్నారని, అలాంటి ఘన చరిత్ర ఉన్న పాఠశాల పేరు ప్రఖ్యాతలను నేటి పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది దిగ జార్చారని పలువురు గ్రామ పెద్దలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పద్మభూషన్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపిన యారవ

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్30**



పద్మభూషన్ అవార్డు గ్రహీత నటసింహం నందమూరి బాలకృష్ణకు హార్థిక శుభాకాంక్షలు అని తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎనిమిదేళ్ల చిరుబాలుడిగా తండ్రి నందమూరి తారక రామారావు పద్మశ్రీ పురస్కారం అందుకుంటున్న ఆ మహోన్నత క్షణాన్ని గర్వాంకిత హృదయంతో వీక్షించిన అతను, అదే కళామతల్లి సేవలో అకుంఠిత దీక్షతో తండ్రి వేసిన బాటలో పయనించి, అత్యున్నతమైన పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించాలని ఆయన అన్నారు. ఆ అపురూపమైన, భావోద్వేగభరితమైన శుభ సందర్భంలో దివంగత తండ్రి నందమూరి తారక రామారావు వలె సాంప్రదాయ తెలుగు పంచెకట్టును సగర్వంగా ధరించి తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పట్ల తన అచంచలమైన గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని యారవ శ్రీనివాసులు అన్నారు.



## వేసవి శిక్షణకు 23 మంది విద్యార్థులు హాజరు

**గ్రంధాల పాలకులు పివి సుబ్బారెడ్డి**



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 30**

గ్రంధాలయ వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శాఖా గ్రంధాలయం బెస్తవారిపేట నందు బుధవారం మూడవరోజు వేసవి శిక్షణ తరుగుదలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులు 23 మంది పాల్గొనడం జరిగినది. విద్యార్థినీ,విద్యార్థులకు డ్రాయింగ్ నేర్పించడం, పాటలు పాడించడం, పుస్తక రీడింగ్ చేపించడం,కథలు చెప్పడం మరియు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించడం జరిగినది. ఉపాధ్యాయులు పీవీ గురుస్వామి మరియు సుజాత పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రంధ పాలకుడు పి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

## కేజీబీవీ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

**శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 30:**

బెస్తవారిపేట పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాల ప్రాంగణంలో కోటి అరవై రెండు లక్షల నలభై నాలుగు వేల రూపాయలతో అప్ గ్రేడ్ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారికి నాయకులు, అధికార యంత్రాంగం పూలమాల శాలువాలు వేసి మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలో పూజా కార్యక్రమంలో పాల్గొని టెంకాయలు కొట్టి నూతన భవన శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని, పాఠశాలల్లో మౌళిక వసతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ రంగనాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి మరియు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలా రెడ్డి అరెస్టు దుర్మార్గపు చర్య

**మండిపడ్డ కాంగ్రెస్ నేత సైదా**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 30**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్యగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు బుధవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ షర్మిలారెడ్డిని అన్యాయంగా అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన చెప్పారు ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలును ఎటువంటి కారణాలు లేకుండా, తమ ఇష్టాను రీతిన అరెస్టు చేసి ఇంటి నుండి బయటకు రాకుండా చేయడం ప్రజాస్వామ్యకమైన చర్యగా సైదా అభివర్ణించారు తన ఇంటి నుండి విజయవాడలోని పార్టీ కార్యాలయానికి కూడా వెళ్లకుండా అడ్డుకోవడం ప్రభుత్వ ధమననీతికి ప్రత్యక్ష నిదర్శనమని సైదా ఆక్షేపించారు ఇటువంటి సంఘటనలు చూస్తుంటే మనం ప్రజాస్వామ్యకమైన భారతదేశంలో ఉన్నామా? లేక పాకిస్తాన్లో నివసిస్తున్నామా అనే సందేహం కలుగుతుందని సైదా వ్యంగంగా చెప్పారు గత జగన్ ప్రభుత్వానికి మించి నిర్బంధాలు విధిస్తున్న డబల్ ఇంజన్ సర్కారుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలో వస్తాయని సైదా విమర్శించారు చంద్రబాబు ప్రభుత్వం ఇటువంటి అరాచక సంఘటనలకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వాన్ని నడిపించాలని సైదా సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా మండవ మురళి కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

**మంగళ గిరిలో జరిగిన కమ్మవారి సేవాసమాఖ్య సమావేశంలో పెద్దల తీర్మానం**








**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 30**

మంగళగిరిలోని రాయల్ బ్యాంకెట్ హాలులో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమ్మ పెద్దలు సమావేశము ఏర్పాటు చేసారు. ఈ సమావేశములో రాష్ట్ర కమ్మ సామజిక వర్గం అవసరాలు దృష్ట్యా కమ్మవారి సేవా సమాఖ్య – ఆంధ్రప్రదేశ్ పేరిట ఒకట్రస్టును కమ్మ వారి సేవా సమాఖ్య–ఆంధ్ర ప్ర దేశ్ ఏర్పాటు ఏర్పాటు చేసారు. సదరు ట్రస్టుకు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావుని, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త పల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ కోటేశ్వరరావు , కార్యదర్శిగా సూరపనేని స్వరూపరాణి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టును ఏర్పాటు చేసిన గూడూరు సత్యనారాయణ కి రాష్ట్ర కమ్మ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమమం లో మండలపు జగదీష్ ,టిటిడి అక్కిన ముని కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, గుమ్మడి రామకృష్ణ గద్దె శ్రీనివాస్,దీని కామేశ్వరరావు ప్రకాశంజిల్లా కమ్మవారి సేవాసమితి కార్యదర్శి ఆలా నాగేశ్వరరావు, కమ్మవారి సేవా సమితి కమ్మవారి సేవాసమితి కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి రావు,తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలు కావవి అస్త్రాలు....

**తూటాల్లాంటి మాటలతో ఆకలి రాజ్యంపై రక్తాక్షరాలనుచిందించిన మహాకవి శ్రీ శ్రీ జయంతి నేడే....**

**కష్టజీవికి అటు ఇటు నిలబడ్డ వాడే కవి అని చెప్పిన మహాకవి శ్రీశ్రీ....**

**అంతఃపుర జనాన్ని కాకుండా కూలి జనాన్ని, వారి శ్రామిక సౌందర్యాన్ని మనకు చూపించిన మహానుభావుడు శ్రీశ్రీ....**

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 30**

సామాన్యుని కష్టనష్టాలకు మూలాలు వెతికిన వ్యక్తి. అసమానతలకు సోషలిజమే పరిష్కారమని, దాని ఔన్నత్యాన్ని చాటి చెప్పిన శ్రామిక పక్షపాతి శ్రీశ్రీ. సాహిత్యాన్ని సామాన్యునికి పరిచయము చేసిన వ్యక్తి. సామాన్యుని ఆకాంక్షలు సాహిత్యంలో వ్యక్త పరిచిన వ్యక్తి. తెలుగు సాహిత్యంలో చిరకాలం నిలిచిపోయే కవి.. శ్రీశ్రీఆయన తెలుగు సాహిత్యాన్ని మూస ధోరణి నుండి బయటికి తీసుకొచ్చారని జనవిజ్ఞా వేదిక రాష్ట్రనాయకులు ప్ .స్వరూపరెడ్డి పేర్కొన్నారు. జనవిజ్ఞానవేధిక కార్యాలయం లో బుధవారం నాడు జరిగిన శ్రీ శ్రీ జయంతి వేడుకల్లో స్వరూపరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో సామాన్యుల బాధకు స్థానం కల్పించారని, ఆయన పాటల్లో సగటు మనిషి ఆవేదన ఉంటుందని. వారి బాధలను పోగొట్టే ఆనందం ఉంటుందనన్నారు. విప్లవ గీతాలైనా...భావాత్మక గీతాలైనా..దేశభక్తి గీతాలైనా....ప్రణయ గీతాలైనా..విరహగీతాలైనా... విషాద గీతాలైనా...భక్తి గీతాలైనా ఆయన కలం నుంచి అలవోకగా జాలువారుతాయన్నా. తెలుగు పాటకు కావ్య గౌరవం కల్పించిన మహాకవి. తెలుగు పాటకు తొలిసారి జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చిన మహనీయుడున్నారు. విప్లవ కవిగా తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తునే... సినీ కవిగా తన రచనలతో ప్రేక్షకులపై పాటల జల్లులు కురిపించాడని, తన కలంతో సామాన్య మానవుడి బాధల్ని పాటల్లో వినిపించిన యుగకర్త శ్రీశ్రీ. "నేను సైతం ప్రపంచాగ్నికి కవితనొక్కటి ఆహుతిచ్చాను" అంటూ సినీకవిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించాడన్నారు. విప్లవ గీతాలను తెలుగు ప్రపంచానికి రుచి చూపించిన మహా ప్రస్థాన కవి. సమ సమాజ స్థాపన తన లక్ష్యం అంటూ తన కలంతో ప్రవచించిన ఆధునిక యుగ ప్రవక్త. ఆయన అసలు పేరు శ్రీరంగం శ్రీనివాసరావు అని ,ఆయన 1910 ఏప్రిల్ 30న పూడిపెద్ది వెంకటరమణయ్య, అప్పటకొండ దంపతులకు జన్మించారని .శ్రీరంగం సూర్యనారాయణ దత్తత తీసుకోవడం వలన ఈయన ఇంటి పేరు శ్రీరంగం గా మారిందన్నారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం మొత్తం విశాఖపట్నంలో జరిగిందని. 1931లో మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ పూర్తి చేశాడు.1935లో విశాఖలోని మిసెస్ ఎవిఎస్ కాలేజీలో డిమాన్స్టేటరుగా చేరారన్నారు . 1938 లో మద్రాసు ఆంధ్రప్రభలో సబ్ ఎడిటరుగా చేరారని. ఆ తర్వాత ఢిల్లీ ఆకాశవాణిలోను, నిజాం సంస్థానంలోను, ఆంధ్రవాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారన్నారు. 1933 నుంచి 1940 వరకు తాను రాసిన 'గర్జించు రష్యా', 'జగన్నాథ రథ చక్రాలు' వంటి గొప్ప కవితలను సంకలనం చేసి 'మహా ప్రస్థానం' అనే పుస్తకంగా ప్రచురించారని పేర్కొన్నారు. శ్రీశ్రీ. తెలుగు సాహిత్యపు దశను, దిశను మార్చిన పుస్తకం గా శ్రీశ్రీ మహాప్రస్థానం మిగిలిపోయిందన్నారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా... విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా....సినిమా పాటల రచయితగా శ్రీశ్రీ అనేక భూమికలు పోషించారనితెలిపారు. సమరానికి నేడే ఆరంభం...ఎవరో వస్తారని ఏదో చేస్తారని అంటూ సందేశాత్మక గీతాలు నేటికి తెలుగు నేలపై ఏదో సందర్భంలో గుర్తించుకోని తెలుగు వారుండరని,. మనసున మనసై బ్రతుకున బ్రతుకై అంటూ మదిలోని భావాలను మనుసుతో ముడిపడిన బ్రతుకును ఆవిష్కరించిన అద్భుత కవి శ్రీశ్రీ.' యని ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా! అంటూ సోమరి పోతులను జాగృతం చేసిన చైతన్య శీలి శ్రీశ్రీ. అన్నారు మాంగల్య బలంలోని 'ఆకాశ వీధిలో అందాల జాబిలి' అంటూ చందమామ పై రాసిన ఈ గీతం శ్రీశ్రీ కలం నుంచి జాలు వారిందేనని పేర్కొన్నారు. 'అల్లూరి సీతారామరాజు'లో చిత్రంలో శ్రీశ్రీ రాసిన 'తెలుగు వీర లేవరా' పాట తెలుగు సినీ పాటల్లో ఆణిముత్యం లా నిలిచిపోయిందని. ఈ మూవీలోని ఈగీతానికే తొలిసారి తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి పురస్కారం లభించిందన్నారు. ఇలా తెలుగు సినీ పాటకు తన రచనతో గౌరవం దక్కేలా చేసారు శ్రీశ్రీ.అని పేర్కొంసారు. 1952 లో ప్రారంభమైన ఆయన సినీ గేయ ప్రస్థానం 1982 వరకు నిరాటంకంగా కొనసాగిందని. దాదాపు 50 చిత్రాల వరకు సినీ సాహిత్యాన్ని అందించారన్నారు. తన రచనలతో ఎంతో మందిని చైతన్య పరిచిన.. ఈ మహా ప్రస్థానా కర్త 1983 జూన్ 15నకన్నుమూశారు.అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటియని. ఆయన మన మధ్యలేక పోయిన ఆయన అందించిన విప్లవ రచనలు ఎప్పటికీ సజీవంగానే ఉంటాయన్నారు.

# ఫెయిల్ అయిన విద్యార్థులకు సొంత డబ్బుతో పరీక్ష ఫీజు చెల్లించిన అల్లినగరం హెడ్మాస్టర్ గురుస్వామి

**పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఫెయిల్ అయిన అల్లినగరం హై స్కూల్‌కు చెందిన 20 మంది విద్యార్థులు. .**

**ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు అవసరమైన ఫీజులను సొంత డబ్బుతో చెల్లించిన హెడ్మాస్టర్ గురుస్వామి.**

**విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు.**

**గురుస్వామి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు ,తల్లిదండ్రులు.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 30**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు అవసరమైన విద్యార్థులు చెల్లించవలసిన ఫీజులను అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురుస్వామి తన సొంత డబ్బుతో ఫీజులు చెల్లించారు. గురుస్వామి తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి గత మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. అయితే వారిలో 20 మంది ఫెయిలయ్యారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. మే నెల 19వ తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఆ మేరకు ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లి మెంటరీ పరీక్షలు రాసేందుకు ఫీజులు చెల్లించారు. అయితే అల్లినగరం హైస్కూల్లో చదువుతూ పదో తరగతి పరీక్షలు ఫెయిల్ అయిన 20 మంది విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి తన సొంత డబ్బుతో 20 మంది విద్యార్థుల కొరకు ఫీజులు చెల్లించారు. మానసికంగా కృంగిపోయి ఉన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఆలోచనతో విద్యార్థులకు సంబంధించిన ఫీజులను తానే చెల్లించానని, పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని దాసరి గురుస్వామి తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలలో విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయ మండపం పై పిడుగు

**చెలరేగిన మంటలు ఆందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు**





**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 30**

ఉరుములు మెరుపులతో భారీ వర్షం మొదలు కావడంతో ఒక్కసారిగా ఊహించని రీతిలో ఆకాశంలో శబ్దాలతో పిడుగులతో దద్దరిల్లింది. కంభం మండలం రావిపాడు వేణుగోపాల స్వామి ఆలయంలోని మండపంపై పిడుగు పడటంతో ఒక్కసారిగా మండపం పై మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అనేకమంది ఆలయ మండపం వద్దకు చేరుకునే సరికి ఒక్కసారిగా మంటలు చెలరేగుతున్నాయి. ఏమి చేయాలో అర్థం కాక అగ్నిమాపక అధికారులకు సమాచారం చేరవేశారు. విషయం తెలుసుకున్న ఆగ్నేమాపక అధికారులు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కంభం పరిసర గ్రామాల్లో ఉరుములు మెరుపుల శబ్దాలతో ఒక్కసారిగా దద్దరిల్లిపోయింది. అలాగే హజరత్ గూడెం లో రెండు గేదెల పిడుగుపాటుకు మృతి చెందినట్లు సమాచారం. భారీ వర్షం దెబ్బకు విద్యుత్ అంతరాయంతో గృహ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు.

## పొదిలి ఉప ఖజానా అధికారికి ఎన్జీవో నాయకుల శుభాకాంక్షలు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 30**

పొదిలి ఉప ఖజానా అధికారి నీ బుధవారం నాడు నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు కలుసుకున్నారు మార్కాపురం ఉప ఖజానాధికారిగా పనిచేస్తున్న శ్రీకృష్ణను పొదిలి ఉప ఖజానాకు కూడా ఇన్చార్జి అధికారిగా ప్రభుత్వం నియమించింది అంతేగాక ఇటీవల సబ్ ట్రెజరీ అధికారి కృష్ణ ట్రెజరీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పొదిలిలో ఎన్జీవో నాయకులు సబ్ ట్రెజరీ అధికారి కృష్ణను కలిసి పుష్పగుచ్చం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రెజరీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా, ఎన్జీవో సంఘం నాయకులు షేక్ సంధాని భాష, విజయ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు మిషన్ శిక్షణ దోహదం

ప్రభుత్వం కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న యువతులు.మహిళలు.

144 మందికి నిత్యం శిక్షణ ఇస్తున్న కుట్టు మిషన్ శిక్షకురాలు.

75 శాతం హాజరు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కుట్టు మిషన్ సర్టిఫికెట్లు పంపిణీ.





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 30.**

తమ కుటుంబాలకు ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వము నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఎంతో దోహదపడుతుందని పలువురు యువతులు మహిళలు తెలిపారు. ప్రభుత్వం కొమరోలుకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని మంజూరు చేసింది .సదరు కేంద్రాన్ని కొమరోలు లోని బొరుగుల బట్టి సమీపంలో గ్రామ సచివాలయం 3 కొరకు నిర్మించిన నూతన భవనంలో ఏర్పాటు చేశారు. సదరు ప్రభుత్వ ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని పెన్ పవర్ ప్రతినిధి సందర్శించి పరిశీలించారు. ఆ సందర్భంగా కుట్టుమిషన్ కేంద్రం ఇన్చార్జి శిరీష మాట్లాడుతూ, ప్రభుత్వము ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రానికి నిత్యం 144 మంది యువతులు, మహిళలు హాజరై శిక్షణ పొందుతున్నారని ఆమె తెలిపారు .వారిలో 72 మంది ఉదయం వేళల్లో ,మరో 72 మంది సాయంత్రం వేళల్లో హాజరవుతున్నారని ఆమె చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు హాజరు నమోదు చేస్తున్నామని, 11 గంటల నుంచి ఒంటి గంట వరకు శిక్షకులకు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నట్లుగా ఆమె చెప్పారు. అలాగే సాయంత్రం ఒంటిగంట నుంచి 2:30 వరకు హాజరు నమోదు, రెండున్నర నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ ఇస్తున్నట్లుగా ఆమె తెలిపారు. కుట్టు మిషన్ కేంద్రానికి సక్రమంగా హాజరుకానివారిని తొలగించి వారి స్థానంలో కొత్తవారికి అధికారులు అవకాశం కల్పిస్తున్నట్లుగా ఆమె చెప్పారు. .50 సంవత్సరాల లోబడి వయసు ఉన్న యువతులు మహిళలు కుట్టు మిషన్ శిక్షణ పొందేందుకు అర్హులని ఆమె చెప్పారు .ఆధార్ కార్డు కులధృవీకరణ పత్రంతో పాటు నిర్ణీత దరఖాస్తు ఫారం తో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరవుతున్న యువతులకు మహిళలకు చంద్రగిరి లక్ష్మీదేవి అనే మహిళ శిక్షణ ఇస్తున్నారని, మూడు నెలల పాటు శిక్షణ కాలం ఉంటుందని ఆమె వివరించారు. 75% హాజరుతో శిక్షణ పూర్తి చేసుకున్న శిక్షకులకు పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి ఉచితంగా కుట్టు మిషన్ తో పాటు, శిక్షణ పొందినట్లుగా సర్టిఫికెట్ అందజేస్తారని ఆమె పేర్కొన్నారు. సర్టిఫికెట్ ఆధారంగా బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కూడా పొందవచ్చు అని ఆమె పేర్కొన్నారు. కాగా కొమరోలు ఎంపీడీవో తదితర అధికారులు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని తరచుగా సందర్శిస్తూ తమ సూచనలు సలహాలు ఇస్తున్నారని శిరీష తెలిపింది.

## రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దద్దాల, గంగసాని





**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30**

రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి కు మర్యాదపూర్వకం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి నియోజకవర్గ వైసీపీ నాయకులు. వైయస్ఆర్ సీపీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,శ్రీరామ శ్రీనివాసులు, సైకం ఏడుకొండలు రెడ్డి, చెనికల శ్రీనివాసులు, భార షరీఫ్, నాగమణి, సుస్మిత, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, పాలేటి ప్రేమ కుమార్, కోడూరి రామసుబ్బారెడ్డి, పోలు మోహన్ రెడ్డి, షేక్ నాగూర్ భాష, ఈర్ల శ్రీను, మడతల వెంకటేశ్వరరెడ్డి, తోకల బ్రహ్మయ్య, ఇండ్ల శ్రీకాంత్, కంటూ కేశవ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి బీమా దరఖాస్తు చేసుకోవాలి...... పొన్నలూరు

**పెన్ పవర్ ఏప్రిల్ 30**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూలీలు ప్రధానమంత్రి సురక్ష బీమా మరియు జీవనజ్యోతి బీమా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన దరఖాస్తు కొరకు బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ నందు పొదుపు ఖాతా ఉన్న వ్యక్తులు, 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు, జాతీయం చేయబడిన బ్యాంకులందు 20 రూపాయలు ప్రీమియం చెల్లించి బ్యాంకులో కానీ పోస్ట్ ఆఫీస్ లో గాని దరఖాస్తు చేసుకున్న యడల ప్రమాదవశాత్తు మరణించిన, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం పొందే అవకాశం, ప్రమాదవశాత్తు పాక్షికంగా అంగవైకల్యం కలిగిన వ్యక్తులకు లక్ష రూపాయలు నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా 436 రూపాయల ప్రీమియం తో బ్యాంకు కానీ పోస్ట్ ఆఫీస్ లో గాని దరఖాస్తు చేసుకోవాలని వయసు వయోపరిమితి 18 నుండి 50 సంవత్సరాలు లోపు మధ్య వయసు కలిగిన వారై ఉండాలని, భీమా చేసుకున్న వ్యక్తులు ఏ కారణంతో అయినా మరణించిన వారికి నామినేకి రెండు లక్షల నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.



# కిశోర వికాసం శిక్షణ కార్యక్రమం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 30**

11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలు, మహిళలు ఉజ్వల భవిష్యత్తుకు కిషోర్ వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంఈఓ జే ప్రసాద్ రావు పేర్కొన్నారు . మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని చంద్రశేఖరపురం పట్టణంలోని 4వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు ఆశ ఎమ్మెస్కేలు హరిత, ప్రవీణ్ వివో లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ జె. ప్రసాదరావు మాట్లాడుతూ 11-18 సంవత్సరాల మధ్య వయసుగల బాలికలను కిశోర బాలికలుగా గుర్తించాలని వారి పూర్తి వివరాలు ఫోన్ నెంబర్లను సేకరించాలని కోరారు. మధ్యలో చదువులు మానివేసిన కిశోర బాలికలను గుర్తించి వారి వివరాలను సేకరించి పాఠశాలలు మరియు కళాశాలలో చేర్పించి చదువులను కొనసాగించేందుకు వారిని ప్రోత్సాహించాలని అన్నారు. శిక్షణ తరగతులు నిర్వహించిన పలువురు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు పొదుపు సంఘాల మహిళలు మహిళా పోలీసులు సమన్వయముగా పనిచేచి గ్రామాల వారిగా కిశోర బాలికల వివరాలను సేకరించాలని అన్నారు. బాల్య వివాహాల వలన కలిగే కష్టనష్టాలను బాలికలకు మరియు తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. మానవ అక్రమ రవాణా, ఏజీ గర్ల్స్ ఆరోగ్యం, రుతుస్రావంలో పాటించవలసిన శుభ్రత, పోషణ, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్స్ యాక్ట్, వ్యక్తిగత ఆత్మరక్షణ, యోగ, ఉపాధి అవకాశములు, బాల్య వివాహం నివారణ పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, యాక్టివ్ సూపర్వైజర్ సరళ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు ఈవోలు తదితరులు పాల్గొన్నారు.



# జేసీబి ఢీ యువకుడుకి గాయాలు





**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 30**

జెసిబి ఢీ కొని యువకుడికి తీవ్ర గాయాలై కుడి చెయ్యి విరిగిన సంఘటన మండలంలోని అయ్యవారి పల్లి గ్రామంలో బుధవారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఈతముక్కల గ్రామానికి చెందిన షేక్. అంబూద్ అనే యువకుడు ఆర్మీకి సెలెక్ట్ అయ్యాడని గురువారం గుంటూరులో పరీక్ష రాసేందుకు తన ఫ్రెండ్ వద్దకు పామూరు బయలుదేరి వెళ్తున్నట్లు చెప్పారు. అయ్యవారిపల్లి గ్రామంలో హైవే పనులు చేస్తున్న జెసిబి ఢీ కొట్టడంతో బైక్ నుంచి కింద పడి కుడి చేతికి తీవ్ర గాయాలై చెయ్యి విరిగినట్లు తెలిపారు. స్థానికులు 108 వాహనానికి సమాచారం సమాచారం అందించారు . మెరుగైన వైద్యం కోసం కందుకూరు తరలించినట్లు చెప్పారు.

**108 ఈఎంటి నిర్లక్ష్య వైఖరి**

సంఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనం లోకి స్థానికులు సహాయంతో క్షత గాత్రుడు షేక్ .అంబూద్ ని 108 వాహనం లోకి ఎక్కించారు. అయితే ఈఎంటి అంబులెన్స్ మార్గమధ్యంలో చికిత్స చేయాల్సి ఉండగా ఈఎంటి వాని మాత్రం తాను ఇక్కడ వైద్యం చేసిన తర్వాతనే అంబులెన్స్ ముందుకు కదులుతుందని చెప్పడంతో స్థానికులు అవాక్కయ్యారు. స్థానికులు ఓ వైపు ప్రాణం పోయేలా ఉందని ఎంతచెప్పినా వినకుండా సుమారు 15 నిమిషాల పాటు అక్కడే అంబులెన్స్ నిలుపుదల చేసింది. క్షతగాత్రులకి వైద్యం చేస్తే తప్ప బండి కదిలేది లేదని అనడంతో ప్రజలు అవాక్కయ్యారు. ప్రాణం పోతుంటే ఇక్కడ వైద్యం చేయడమేంటని ప్రజలు ప్రశ్నించారు . ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుకునే ఇలాంటి వారిపై ఉన్నతాధికారి చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

## పొదిలి మునిసిపల్ కమిషనర్‌ను కలసిన ఎన్జీవో సంఘ నాయకులు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 30**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డిని బుధవారం నాడు ఎన్జీవో సంఘం నాయకులు కలుసుకున్నారు కమిషనర్ నారాయణరెడ్డి ఇటీవలే బదిలీపై పొదిలికి వచ్చారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని ఎన్జీవో సంఘం నాయకులు కమిషనర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు అలాగే పుష్పగుచ్ఛం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ నారాయణరెడ్డిని కలసిన వారిలో ఎన్జీవో సంఘం నాయకులు షేక్ సంధాని భాష, షేక్ కరీముల్లా, మారుతీ రావు, సుబ్బారావు, విజయ తదితరులు ఉన్నారు.



## పాఠశాల కమిటీ తీర్మానాలను పరిగణించాలి

### ఏపీటిఎఫ్ మండల శాఖ విజ్ఞప్తి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 30**

పాఠశాల విద్యా కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించి , పాఠశాల అవసరాలు, పిల్లల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మండలంలో ఉన్నటువంటి ఆరు ప్రాథమికోన్నత పాఠశాలలను అలాగే కొనసాగించాలని తీర్మానించారని ఆ తీర్మానాల మేరకు మండలంలో ఉన్న ఆరు యుపి స్కూల్స్ ఉన్నవి ఉన్నట్లుగా కొనసాగించేటట్లు చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ సిఎస్పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జేఎస్ ఆనందబాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. పాఠశాల అవసరాల నేపథ్యం పాఠశాల యొక్క స్థితిగతులలో స్కూల్ కమిటీ కీలకమైన పాత్ర వహిస్తుందని అలాంటి స్కూల్ కమిటీలు ఇచ్చిన తీర్మానాలను పక్కనపెట్టి యూపీ స్కూల్స్ డీ గ్రేడ్ చేయడం సరికాదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మారుమూల ప్రాంతమైన సిఎస్పురం మండలంలోని ఆరు యూపీ పాఠశాలలను కొనసాగించాలని, జిల్లాలో కొనసాగిస్తున్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాలల నిబంధనలను మేరకే ఈ పాఠశాలలు కూడా కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. స్కూల్ కమిటీ తీర్మానాల మార్పు కొరకు ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావద్దని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

## పొదిలి ఏఎంసి చైర్మన్ ఇమాంసాను కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 30**

పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన స్థానిక ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు సయ్యద్ ఇమాంస ను బుధవారం నాడు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు పలువురు కలుసుకున్నారు ఈ సందర్భంగా ఇమాంసాను పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ పట్టణంలోని ఆరవ అవార్డు కు చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు కలుసుకొని, శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో ఇమాంస మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు

## కారు బోల్తా పడి వ్యక్తి మృతి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 30**

మండలంలోని కంభంపాడు గ్రామానికి సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. మండలంలోని అరివేముల గ్రామంనకు చెందిన బాణాల కృష్ణ 42 సంవత్సరాలు అనే వ్యక్తి పామూరు నుండి కారులో స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో కంభంపాడు సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది ఈ ఘటనలో కృష్ణ అక్కడికక్కడే మృతి చెందారు. కారు ఫల్టీలు కొట్టడంతో నుజ్జు నుజ్జయింది సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఆర్ సుమన్ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మరో మారు స్పందించిన సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు మరియు వైఎస్ఆర్సిపి టియుసి అధ్యక్షులు షేక్షావలి

### ఇటీవల విద్యుత్తు ఘాతకానికి గురై మరణించిన కుటుంబానికి 5000 వేలు ఆర్థిక సాయం



**పెద్దదోర్నాల పెన్ పవర్ ఏప్రిల్ 30**

మండలంలోని గంటవానిపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతుకానికి గురై మరణించిన కుటుంబాన్ని పరామర్శించి మృతుడు ఎలకపాటి ఏసు దానం కుటుంబానికి ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసిన వైఎస్ఆర్సిపి టియుసి అధ్యక్షులు షేక్షావలి ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ తనకు దేవుడు ఇచ్చిన దాంట్లో పేదలకు సహాయం చేయటంలో మహానందం ఉందని ఆ భగవంతుని దీవెనలు కుటుంబ పెద్దలు కోల్పోయిన ఈ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని తను ఆకాంక్షిస్తున్నట్లు తెలియచేస్తాను, ఆర్థికపరంగా ఎలాంటి సమస్యలైనా ఈ కుటుంబానికి ఉంటే ముందు ముందు రోజుల్లో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా తాను ముందుండి అన్ని రకాల తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు సర్దార్, విజయ్, వెంకీ, డీఎస్కే రెడ్డి, తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# దొనకొండలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ శాఖలో ఎస్సైగా మోడీ ఎల్లయ్య ఉద్యోగ పదవీ విరమణ సన్మాన సభ







**దొనకొండ ఏప్రిల్ 30 పెన్ పవర్**

మండల కేంద్రంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ శాఖలో ఎస్ఐగా మోడీ ఎల్లయ్య ఉద్యోగం చేస్తూ బుధవారం ఉద్యోగ పదవీ విరమణ సన్మాన సభ ఏర్పాటు చేసి ఆయా శాఖ సిబ్బంది వారిచే సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. ప్రకాశం జిల్లా దొనకొండ లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్ పి ఎఫ్ శాఖలో గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలందించి ఉద్యోగ విరమణ చేయుచున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా ఏఎస్ఐ మోడీ ఎల్లయ్య దంపతులకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దొనకొండలో ఉద్యోగం చేస్తూ అందరి పట్ల మంచితనంతో అందరి మన్నలను పొందుకున్న ఏ ఎస్ ఐ మోడీ ఎల్లయ్య దంపతులను రైల్వే లోని అన్ని శాఖల అధికారులు మరియు బంధువులు ఆర్పిఎఫ్ శాఖ సిబ్బంది కలిసి ఏఎస్ఐ గా ఉద్యోగ విరమణ సంపూర్ణంగా ఉద్యోగ విరమణ చేయుచున్న ఏఎస్ఐ మోడీ ఎల్లయ్యను ఘనంగా సన్మానిస్తూ శాలువా కప్పి పూలమాలలతో అభినందనలు తెలిపారు వారి భావి జీవితం అష్టైశ్వర్యాలతో ఆయుఫ్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు అదే క్రమంలో పలువురు వ్యాపారస్తులు ఉద్యోగ విరమణ చేస్తున్న ఏఎస్ఐ మోడీ ఎల్లయ్యను ఘనంగా సన్మానించి శాలువాలతో మరియు బహుమతులతో శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఓడబ్ల్యు శాఖ అధికారులు శాఖ అధికారులు మెడికల్ స్టాఫ్ మరియు రైల్వే ఆర్పిఎఫ్ శాఖ సిబ్బంది మరియు స్టేషన్ స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం బాలికల సర్వేపై అవగాహన సదస్సు





**దొనకొండ ఏప్రిల్ 30 పెన్ పవర్**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కిషోర్ వికాసం జి ఎం ఎస్ కె లు ఎ.డబ్ల్యు.డబ్ల్యు, ఆశా లాకు మీటింగ్ నిర్వహించడం జరిగింది ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ 11 నుండి 18 సంవత్సరాల కిషోరి బాలికలను సర్వే చేసి వారిని గ్రూపులుగా విభజించి కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపు లు నిర్వహించాలని ఒక గ్రూపు ఐదు నుండి 20 మంది ఉండాలని చిన్న గ్రూపులు అయితే చిన్న గ్రూపు అయితే ఒక లీడర్ పెద్ద గ్రూపు అయితే ఇద్దరు లీడర్స్ ను పెట్టాలి గ్రామ కమిటీ కన్వీనర్ జి ఎం ఎస్ కె, ఏ డబ్ల్యు డబ్ల్యు, మరియు ఏఎన్ఎం, ఆశ, వివో ఏలు కమిటీ సభ్యులుగా ఉంటారని తెలియజేసినారు ఎంఈఓ సాంబశివరావు, మాట్లాడుతూ కిషోర్ ఈ బాలికల ఎడ్యుకేషన్ గురించి తెలియపరిచినారు ఎంపీడీవో ఎం శ్రీదేవి డ్రాప్ అవుట్ పిల్లలకు చిన్న వయసు లో పెళ్లి చేయకూడదు స్కూల్లో చేర్పించాలి ట్రైనింగ్ ఇవ్వాలి కిషోరి బాలికలు కు మీటింగ్ నిర్వహించి అవగాహన కల్పించాలని తెలియపరిచినారు సి హెచ్ ఓ కే ఏ ఎస్ విన్యాసమ్మ కిషోరి బాలికలకు హెల్త్ పరంగా వచ్చే సమస్యల గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ కే , లు అంగన్వాడి వర్కర్లు, మరియు ఆశలు హాజరయ్యారు.

## ఘనంగా శ్రీ సీత సమేత రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం..... పొన్నలూరు





**పెన్ పవర్ పొన్నలూరు ,ఏప్రిల్ 30**

మండలంలోని నాగిరెడ్డిపాలెంలో బుధవారం శ్రీ సీతా సమేత రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కుంబాభిషేకంలో భాగంగా బుధవారం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సీతారాములవారికి వేద మంత్రోచ్చరణలతో మంగళహారతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలములోని భక్తులు గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

## నూతన గృహ శంకుస్థాపనలో పాల్గొన్న ఇంటూరి రాజేష్

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30**

వలేటివారిపాలెం మండలంలోని నూకవరం గ్రామం లో నలమోతు శ్రీహరి నూతన గృహ శంకుస్థాపన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, ఇంటూరి యలమంద తదితరులు పాల్గొన్నారు.





# సామాజిక పెన్షన్ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలి

**5,514 మంది పెన్షన్ దారులకు 2 కోట్ల 47 లక్షల 24 వేల రూపాయలు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి.**

**ఉదయం 7 గంటల నుంచి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలి -తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలి.**

**లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు అందకుండా సక్రమంగా పెన్షన్లు పంపిణీ చేయాలి.**

**సూరవారి పల్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 30**

కొమరోలు మండలంలో మే నెల 1వ తేదీన చేపట్టనున్న సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నూరు శాతం పూర్తి చేయాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు .బుధవారం ఎంపీడీవో కొమరోలు మండలం సూరవారిపల్లె గ్రామ సచివాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మే ఒకటవ తేదీ నుంచి చేపట్టనున్న మే నెల సామాజిక పెన్షన్లను గురువారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభించాలని ఆయన కోరారు. కొమరోలు మండలంలో మే నెలకు సంబంధించి 5,514 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 47 లక్షల 24 వేల రూపాయలు పంపిణీ చేయవలసి ఉన్నదని ఆయన చెప్పారు .సిబ్బంది తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు .ఎలాంటి అవినీతి అక్రమాలకు నిర్లక్ష్యానికి అవకాశం లేకుండా నూరు శాతం పెన్షన్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే తనను ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, అంతే తప్ప లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు అందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు కాగా ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల సర్వేలను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎంపీడీవో మస్తాన్వలి గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా అంకితభావం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు .గ్రామ సచివాలయానికి వివిధ అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలతో సఖ్యతగా వ్యవహరిస్తూ ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## కొమరోలు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**అసౌకర్యాన్ని గురైన వినియోగదారులు.**

**బుధవారం సాయంత్రం వీచిన పెనుగాలులకు నాగిరెడ్డిపల్లి వద్ద విద్యుత్ లైన్ పై విరిగిపడ్డ చెట్ల కొమ్మలు.**

**దెబ్బతిన్న విద్యుత్ లైన్ తో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా.**

**విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సత్వర చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది.**





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 30**

కొమరోలు మండలంలో బుధవారం సాయంత్రం వీచిన పెనుగాలులకు చెట్ల కొమ్మలు విరిగి లైన్ పై విరిగిపడిన సంఘటనలతో బుధవారం సాయంత్రం 4:30 నుంచి సరఫరా నిలిచిపోయింది. దీనితో వినియోగదారులు అసౌకర్యానికి గురయ్యారు. బుధవారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో మండలంలో పెనుగాలులు వీచాయి. పెనుగాలుల ప్రభావానికి తాటిచెర్ల పంచాయతీలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో విద్యుత్ లైన్ పై చుట్టుకొమ్మలు విరిగిపడ్డాయని విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు. దీనితో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బుధవారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా రాత్రి 8 గంటల వరకు కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాలేదు దీనితో వినియోగదారులు అసౌకర్యాన్ని గురయ్యారు. ప్రధాన వీధులు అంధకారంలో ఉండిపోవటంతో వ్యాపారస్తులు కూడా దుకాణాలను త్వరగా మూసివేసి వెళ్లారు. నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు కొంత ఇబ్బందులకు గురయ్యారు .కాగా నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో విద్యుత్ లైన్ పై పడిన చెట్ల కొమ్మలను తొలగించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సత్వర చర్యలు తీసుకున్నారు. దీనితో రాత్రి 8 గంటలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది. దీనితో వినియోగదారులు ఊరట చెందారు.

# భైరవకోనలో వేలం పాటల ద్వారా ఆదాయం రూ .41,17,000/-

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 30**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని అంబవరం కొత్తపల్లి పంచాయతీ పరిధిలో గల ప్రముఖ శైవ క్షేత్రమైన భైరవకోనలో భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో ఆలయ కార్య నిర్వహణాధికారి వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో దుకాణములు నిర్వహణ కొరకు వేలంపాటలు నిర్వహించగా రూ.41, 17,000/-ఆదాయం వచ్చినట్లు భైరవకోన దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫలహారశాల నడుపుకొను హక్కు ద్వారా రూ. 1,54,000/- క్యాసెట్లు సీడీలు హక్కు ద్వారా రూ.1,98,000/- , పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు ద్వారా రూ.10, 74,000/- , కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు, పండ్లు, పూలు మరియు జాకెట్లు చీరలు అమ్ముకొను హక్కు ద్వారా రూ.14,05,000/- , మిఠాయిలు అమ్ముకొను హక్కు ద్వారా రూ.1,25,000/- ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముకొను హక్కు ద్వారా రూ. 7,30,000/- కూల్ డ్రింక్స్ మరియు ఐస్ క్రీమ్స్ అమ్ముకొను హక్కు ఐటమ రూ.2,01,000/- , కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు ద్వారా రూ. 1,68,000/- , చీరలు రవికలు ప్రోగు చేసుకునే హక్కు ద్వారా ఆదాయం 62,000/-రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు



గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 13 లక్షల 25 వేల ఐదువందల రూపాయలు అధికముగా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు, గుంటిమడుగు వెంకట రామరాజు, ముద్దులూరి వెంకటరాజు, గుంటిమడుగు వెంకటరామరాజు, ముద్దులూరి శ్రీనివాసరాజు, రుద్రరాజు రాజేంద్రరాజు, అర్చక బృందం ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఏర్పాటు

**ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం నాయకుడు గుంటగాని పేతూరు.**

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30.**

ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దళిత రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటగాని పేతురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండ్లూరి కాంతారావు, ప్రధాన కార్యదర్శి మురహరి శ్రీనివాసురావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు హజారుద్దీన్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు బందెల ప్రభుదాస్, రాష్ట్ర మైనార్టీ మహిళా అధ్యక్షురాలు సోను నియామక పత్రం ఐడి కార్డులు అందజేయడం జరిగినది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ మహిళా అధ్యక్షురాలు సంఘం ప్రత్యూష, నెల్లూరు జిల్లా మహిళా యూత్ అధ్యక్షురాలు ప్రమీల, నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ మహిళ నాయకురాలు అన్యం సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు గర్రెన పందిళ్ళ ప్రభుదాస్, సంఘం సభ్యులు , నల్ల బూతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షిత ఫార్మ కంపెనీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 30**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గారి వియ్యంకులు చందన రామేశ్వర రావు హైదరాబాద్ లోని గచ్చిబౌలి లో రక్షిత డ్రగ్స్ మరియు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేశారు. బుధవారం ఫార్మా కంపెనీ నూతన కార్యాలయాన్ని కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు దంపతులు, కె వి ప్రకాశ్ రావు,కదిరి పార్థసారథి దంపతులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త గిరిధర్ రెడ్డి,వరికుంటపాడు మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, సుంకర అంజనాద్రి,తాతారావు ,డాక్టర్ కదిరి వరుణ్, అవినాష్ దంపతులు,



తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## చలివేంద్రం ఏర్పాటు చలివేంద్రం ప్రారంభించిన టిడిపి నాయకుడు చింతల శ్రీనివాసులు



**సీతారామపురం పెన్ పవర్ -ఏప్రి 30**

ఎండ తీవ్రతలు అధికమవుతున్న దృష్ట్యా మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు సీతారామపురం బస్టాండ్ కూడలి వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతల శ్రీను మాట్లాడుతూ ఎండలు ఎక్కువమవుతున్న సందర్భంగా ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకుని చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని, మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వందలాదిమంది ప్రయాణాలు చేస్తుంటారని అటువంటి వారికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, మత్తూరు సుమన్, పిడతల తిరుపతయ్య, కిరణ్, మైనార్టీ నాయకుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయతా భావనతో మెలగాలి

## లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదంగవే



**వెంకటాచలం,(పెన్ పవర్) ఏప్రిల్ 30**

10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే ఆధ్వర్యంలో 10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం అక్షర విద్యాలయ నందు నిర్వహింపబడుతున్నది. ఈ శిక్షణ శిబిరానికి మొత్తం 573 మంది ఎన్సిసి క్యాడెట్లు హాజరై శిక్షణ పొందుతున్నారు. ఈ క్యాంపులో ఈరోజు శారీరక వ్యాయామం, నౌక నమూనా నిర్మాణం,ఆయుధ శిక్షణ,పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎన్ సి సి జనరల్, సోషల్ అవేర్నెస్, రిగ్గింగ్,డిజాస్టర్ మేనేజ్ మెంట్, సీమాన్ షిప్, డ్రిల్,తదితర అంశాలపై కేడేట్లకు శిక్షణ నిచ్చారు. ఆరోగ్యం పరిశుభ్రత అంశంపై డాక్టర్ ప్రమోద్ వారి వైద్య



సిబ్బంది, హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, తదితరులు కేడేట్లకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ మాట్లాడుతూ...... ఎండలు ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యం యెడల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు సరిపడా తాగాలని, వడ దెబ్బ తగలకుండా శిక్షణ పొందాలని, అవసరం అయితే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వినియోగించుకోవాలని, రోజూ కనీసం ఓ గంట పాటు నడక, యోగ ఆసనాలు వేయడం, ధ్యానం చేయడం ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్య వంత మైన భారత దేశాన్ని చూడగలమని అటువంటి ఆరోగ్య వంత మైన దేహంలో ఆరోగ్య వంతమైన దేశాన్ని చూడగలమని, దీనికొరకు యువత బాల్యం నుంచే మంచి ఆరోగ్య అలవాట్లు, క్రమశిక్షణ, జాతీయ భావనతో మెలగాలని, దేశభక్తి, సేవాభావం కలిగి ఉండాలని కేడేట్లకు ఉద్బోధించారు. అనంతరం క్యాంపు కమాన్డెంట్ గణేష్ గొదం గవే డాక్టర్ ప్రమోద్ కి ఎన్ సి సి యూనిట్ తరపున జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

**హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ......** రోజుకు రెండు సార్లు స్నానం చేయాలని, ఆహారానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్ర పరచుకోవాలని, చేతులను ఎలా శుభ్ర పరచుకోవాలో వివరించారు. అనంతరం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు గుండాల నరేంద్ర బాబు, మల్లికార్జున రెడ్డి, మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఆఫీస్ సిబ్బంది సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, సీనియర్ అసిస్టెంట్లు షెహనాజ్ బేగం, కల్పన,జూనియర్ అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా శిభిరానికి మొత్తం 573 మంది ఎన్సిసి క్యాడెట్లు హాజరై శిక్షణ పొందుతున్నారు.

## కిషోర బాలికలకు బాల్య వివాహాలపై, బాలల అక్రమ రవాణా పై అవగాహన కల్పించాలి

ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య

ఎంపీపీ గంగసాని లక్ష్మి

ఎంఈఓ కరుణ కుమారి





**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30**

వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పించాలి అని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంఈఓ కరుణకుమారి లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ అధ్యక్షతన మహిళా పోలీసులకి, ఎం పి హెచ్ లు, అంగన్వాడి కార్యకర్తలకి, ఆశా కార్యకర్తలు, వివో ఏల లకు కిషోరి వికాసం ప్రోగ్రాం పై అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంపిపి గంగసాని లక్ష్మి, ఎంఈఓ కరుణ కుమారి లు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు గ్రామస్థాయిలో 5 గురు కమిటీ సభ్యులు కిశోర బాలికలను గుర్తించి 10 లేక 15 మందిని గ్రూపుగా చేసి వ్యక్తిగత పరిశుభ్రత, నైతిక విలువలు, ట్రాఫికింగ్, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం మండల కమిటీ మెంబర్, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, మహిళా పోలీసులు, ఏ ఎన్ ఎం లు, వివో ఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ రామసుబ్బులు, టి అమల, అనిత, వాణి, రమీజ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ 50 లక్షల ఆర్థిక సాయం అభినందనీయం

జనసేన నాయకులు కృతజ్ఞతలు




**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 30**

ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్ కుటుంబానికి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 50 లక్షల ఆర్థిక సహాయం చేయటం అభినందనీయం అన్నారు. బుధవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ , జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ."ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, మధుసూదన్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని పవన్ కళ్యాణ్ భరోసా ఇవ్వడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఆయన ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారు" అని అన్నారు. మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని, ఆయనకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. "పవన్ కళ్యాణ్ ప్రకటించిన 50 లక్షల ఆర్థిక సహాయం మధుసూదన్ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆయన మానవత్వం, సానుభూతికి ఇది నిదర్శనం" అని జనసేన నాయకులు పేర్కొన్నారు .ఉగ్రవాదులను కూకటి వేళ్లతో పెకిలించివేయాలని అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు మధుసూదన్ కుటుంబానికి 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తిని భారతదేశంలో మునుపెన్నడూ చూడలేదని, భవిష్యత్తులో ఉండబోరని" అన్నారు. మధుసూదన్ కుమారుడు 10 సంవత్సరాల వయసులో 20 సంవత్సరాల మెచ్యూరిటీ కలిగి ఉన్నాడని అన్నారు. మధుసూదన్ భార్య కామాక్షి రాత్రిపూట బాబు ఏడుస్తున్నాడని పవన్ కళ్యాణ్ కి చెప్పలేదని, కానీ పవన్ కళ్యాణ్ సంతాప సభలో చెప్పడం ఆయన సిక్స్త్ సెన్స్ కి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ షేక్ జమీర్ , పట్టణ ఉపాధ్యక్షుడు గాదంశెట్టి రవికుమార్, జిల్లా నాయకులు పవన్ కుమార్ యాదవ్ , దగదర్తి మండల అధ్యక్షులు వెంకట్ యాదవ్, సీనియర్ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వర్లు బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి యూనివర్శిటీలో ఘనంగా ప్రారంభమైన సాఫ్ట్ బాల్ టోర్నమెంట్.

ముఖ్యఅతిథిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.







**వెంకటాచలం, (పెన్ పవర్) ఏప్రిల్ 30**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ మహిళల విభాగ ప్రారంభ కార్యక్రమం నేడు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి శాసనసభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం అనంతరం జ్యోతి ప్రజ్వలనతో క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ...... ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతోపాటు, విశ్వవిద్యాలయ ఖ్యాతిని దేశవ్యాప్తంగా వ్యాపింపజేస్తాయని అన్నారు. విశ్వవిద్యాలయం క్రీడలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్ విశ్వవిద్యాలయ టోర్నమెంట్లను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ...... విశ్వవిద్యాలయంలో ఈ టోర్నమెంట్ నిర్వహణకు అద్భుతమైన క్రీడా మౌలిక వసతులు కల్పించారని, అందుకు గాను సిబ్బందిని, వారు సమిష్టి కృషిని అభినందిస్తున్నానని అన్నారు. మహిళల కోసం నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ద్వారా యువతలో క్రీడలపై ఆసక్తి పెరగడమే కాకుండా మహిళా సాధికారతకు ఇది సోపానంగా నిలుస్తుందని తెలిపారు. విద్యారంగం అభివృద్ధితోపాటు క్రీడలకూ తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, భవిష్యత్తులో సైతం యూనివర్శిటీ ఎటువంటి కార్యక్రమాలు రూపొందించినా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, వివిధ యూనివర్శిటీల క్రీడాకారులు, కోచ్ లు, రిఫరీలు, వర్సిటీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మే 18న వాసవి కన్యకాపరమేశ్వరి పునః ప్రతిష్ఠా కుంభాభిషేకం

### బ్రోచర్ను ఆవిష్కరించిన ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు కందుకూరి



**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 30**

కావలి పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం మే నెల 18 వ తేదీన వాసవి మాత పునః ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవం కన్నుల పండుగలా జరగనుందని, శృంగేరీ జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలు మే 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు కందుకూరు వెంకట సత్యనారాయణ,సభ్యులు కార్యక్రమం బ్రోచర్స్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, మే 13వ తేదీన పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తారని వెల్లడించారు. మే 17వతేదీనస్వామివారిపూర్ణకుంభ స్వాగతం ఉంటుందని, అనంతరం శృంగేరీ పీఠాధిపతుల అనుగ్రహ భాషణంఉంటుందనివారుపేర్కొన్నారు. ముఖ్యమైన ఘట్టం పునః ప్రతిష్ఠా కుంభాభిషేకం మే 18వ తేదీన ఉదయం 9 గంటలకు శాస్త్రోక్తంగాజరుగుతుందనిఆలయ కమిటీతెలిపారు. కుంభాభిషేకం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వారువివరించారు. ఈ పునః ప్రతిష్ఠా మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిటీ ప్రచార కార్యదర్శి సి. వి. సి. సత్యం, ప్రముఖులు ఒలేటి. నాగేశ్వరరావు, కోశాధికారి నల్లూరి రోశయ్య, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గాదం శెట్టి వేణుగోపాల్,ఒరుగంటి. రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా హౌజ్ అరెస్ట్ హేయమైన చర్య

కైపు వెంకటకృష్ణా రెడ్డి
అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్,
దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**దర్శి ఏప్రిల్ 30 పెన్ పవర్**



ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా అరెస్ట్ అయ్యారు. ఉద్దండరాయుని పాలెంలో ఈరోజు బుధవారం షర్మిల పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఏపీసీసీ చీఫ్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. 2015 లో ప్రధాన మంత్రి పీఎం నరేంద్ర మోడీ ఉద్దండరాయుని పాలెంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల నిర్ణయించగా అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఉద్దండరాయుని పాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. ఆ ప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. షర్మిల ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఆమె నివాసం వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కైపు వెంకటకృష్ణా రెడ్డి అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాట్లాడుతూ ఒక మహిళ మీద, అది కూడా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిపై పోలీసులు జులం ప్రదర్శించడం సిగ్గు చేటు అన్నారు. దీనికి చంద్రబాబు, హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. షర్మిలమ్మను ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పక్షాన కమిటీ వేసుకుని రాజధానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నామని , అక్కడ పరిస్థితులు పరిశీలనకు కమిటీ వేసుకుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని శ్రీ యం. యచ్. ఇనాయతుల్లా గారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము అడిగే ప్రశ్నలు కూటమి ప్రభుత్వము సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విస్మరిస్తూ వుందని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎప్పుడు తీసుకొస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి హేయమైన చర్యలకు బయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

# బైపాస్ పై రోడ్డు ప్రమాదం - ఇద్దరు మృతి







**కందుకూరు పెన్‌పవర్, ఏప్రిల్ 30**

కందుకూరు శివారులో కొత్తగా నిర్మించిన చుట్టుగుంట బైపాస్ వద్ద బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో కందుకూరుకు చెందిన సామి వెంకట రమణయ్య (60) అక్కడికక్కడే మృతి చెందారు. వలేటివారిపాలెం కు చెందిన కట్టా పుష్పా (60) మృతి చెందారు.బైపాస్ పై కందుకూరుకు వెళుతున్న బైకు ఎదురుగా వస్తున్న కార్ ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. బైక్, కార్ అదుపుతప్పి బైపాస్ కింద ఉన్న కాలువలో పడ్డాయి. బైకుపై వెళుతున్న వెంకట రమణయ్య అక్కడికక్కడే మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న పుష్పకు తీవ్ర గాయాలు కావడంతో కందుకూరు లోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు సంఘమిత్రకు తరలించారు. మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కట్టా అంజయ్యకు కూడా తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జీతాలు ఇవ్వాలని పారిశుధ్య కార్మికుల నిరసన

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30**

మాకు జీతాలు ఇవ్వరా అంటూ కందుకూరు పట్టణంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ప్రభుత్వాని సూటిగా ప్రశ్నిస్తున్నారు. మాకు జీతాలు ఇచ్చేవరకు మా పోరాటం ఆపమని ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నిరసన ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి మాకు జీతాలు వేయడం లేదని, 3 సంవత్సరాల 7 నెలలు పి ఎఫ్ వేయలేదని అడిగితే పనిలోనుండి తీసేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యశాలకు వచ్చే ప్రతి రోగికి మేము అనునిత్యం సేవలు చేస్తున్నామని మా చేత పనులు చేయించుకుంటున్నారు తప్ప మాకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని, మమ్మల్ని మనుషులుగా కూడా గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో వైద్యశాలలో పని చేసే ప్రతి కార్మికుల్ని పూల వర్షంతో మమ్మల్ని అభినందించారని తరవాత రోజుల్లో పురుగుల్లా హీనంగా చూడటం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నిస్తున్నారు. సూపర్వైజర్ సైతం కాంట్రాక్టర్ కి మద్దతు పలుకుతూ మమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వైద్యశాల సూపర్ ఇండెంట్ ని అడిగిన కాంట్రాక్టర్ ఇవ్వంది నేనేం చేయలేనంటూ చెప్పడం బాధాకరమని వారు పేర్కొన్నారు. మాకు న్యాయం జరిగేంతవరకు నిరసన దీక్షను కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు, సిపిఐ నియోజకవర్గా కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి వై ఆనంద్ మోహన్, అధ్యక్షులు కే మురళి, ప్రభుత్వ వైద్యశాల పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు గిట్టుబాటు ధరలపై
# బుర్రా ఆధ్వర్యంలో జగన్ కి విన్నపం







**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30:**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అత్యధికంగా కందుకూరు డివిజన్లో పొగాకు పంటను సాగు చేసే రైతులు ఉన్నారని ఈ సంవత్సరం కూడా వేలాది ఎకరాలు రైతులు పొగాకు సాగు చేశారని అయితే సరైన గిట్టుబాటు ధర రాక రైతుల తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఉందని దీనిపై ఇప్పటికే రైతుల్లో ఆందోళన నెలకొని ఉన్నందువలన తమరు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుకు గిట్టుబాటు ధర కల్పించే దానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు సంతోషంగా లేరని ప్రతి పంటకు గిటుబాటు ధర రాక ఆందోళన చెందుతున్నారని పొగాకు రైతు పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉన్నందున పరిష్కారానికి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆందోళనకు కూడా సిద్ధమవుతానని తెలియజేశారు.

# జగన్‌ను కలిసిన కౌలు రైతులు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30**

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం అనేకమంది కౌలు రైతులు తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉలవపాడు మండలం శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం భూములను బహిరంగ కౌలు వేలంపాటకు డిపాజిట్ చెల్లించి టోకెన్ తీసుకుని హాజరైన 30 మంది రైతులను వేలంపాటలో పాల్గొననివ్వకుండా దౌర్జన్యంగా వ్యవహరించిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పై తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు జరిగిన సమస్యను జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వేలంపాట లో పాల్గొని అధిక మొత్తానికి పాట పాడిన కూడా వైసీపీ సానుభూతిపరులమని దృష్టితో పాట రాకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆలయ ఈవో, ఎండోమెంట్ సిబ్బంది, పోలీసు అధికారులు, తెలుగుదేశం పార్టీ అనుయాయులు, మరి కొంతమంది ప్రైవేటు వ్యక్తులతో అడ్డుకొని పాట పాడకుండా చేశారని దీనివలన గతంలో మేము వేసిన పంట కూడా చేతికి రాకుండా నష్టపోతున్నామని తెలియజేశారు. కౌలు రైతుల సమస్యను అసాంతం విన్న జగన్మోహన్ రెడ్డి సంబంధిత అధికారులపై తగిన చర్యలకు ఉన్న త స్థాయి అధికారులకు ఫిర్యాదు చేద్దామని, న్యాయపరమైన చర్యలు తీసుకొనుటకు లీగల్ గా ప్రొసీడ్ అవుదామని రైతులకు భరోసా ఇచ్చారు. సెంట్రల్ పార్టీ ఆధ్వర్యంలో ఉన్న లీగల్ సెల్ ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. కౌలు రైతులను పాటలో పాల్గొనకుండా చేసినటువంటి ఏ స్థాయి అధికారులను వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. జగన్ కలిసి వినతిపత్రం ఇచ్చిన కౌలు రైతులలో వెంకట్రామిరెడ్డి, రాఘవరెడ్డి,సిహెచ్.వి.రామిరెడ్డి, ఎం మహేందర్, కె.వి నర్సారెడ్డి, కే కృష్ణారెడ్డి, ఏం రఘురామిరెడ్డి, శివారెడ్డి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెపాటి మాల్యాద్రి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30**

మండలంలోని మాచవరం గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విశిష్ట సేవలందించిన గొర్రెపాటి మాల్యాద్రి పదవీ విరమణ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సభకు ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాల్యాద్రి తమ జీవితాన్ని విద్యారంగానికి అంకితం చేసిన గొప్ప ఉపాధ్యాయులు అని అన్నారు. విద్యార్థుల పట్ల ఆయన చూపిన శ్రద్ధ, నిబద్ధత, ప్రేమ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆయన సేవలు మాచవరం పాఠశాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.. అనంతరం మాల్యాద్రి ని శాలువాతో సత్కరించి స్మారక చిహ్నం అందజేశారు. రిటైర్మెంట్ అనంతరం మాల్యాద్రి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తన వీడ్కోలు ప్రసంగంలో మాల్యాద్రి ఉద్వేగంగా మాట్లాడుతూ మాచవరం ఉన్నత పాఠశాలలో నేను అందించిన సేవలు నా జీవితంలో అత్యంత ఆనందదాయకమైన, మరపురాని అనుభవాలు. విద్యార్థులు, సహోద్యోగుల నుండి అందిన సహకారం ఎల్లప్పుడు జీవితాంతం గుర్తుంటుందని తెలిపారు. విద్యార్థులు మాల్యాద్రి మార్గదర్శకత్వంలో పొందిన జ్ఞానం, ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకుంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 2024 - 25 వ సంవత్సరం 10వ తరగతిలో మాచవరం ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నక్షత్ర గ్రాండ్ హోటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30**

పట్టణంలోని పామూరు రోడ్ లో వలేటివారిపాలెం మండలం నలదలపూరు గ్రామానికి చెందిన మన్నం కృష్ణ ఆహ్వానం మేరకు నక్షత్ర గ్రాండ్ హోటల్ ను బుధవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి నిర్వాహకులు కృష్ణ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, రావూరి రామకోటయ్య, చుండూరి శ్రీనివాసరావు, కొమ్మి ప్రవీణ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలి

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో వెంకటాద్రిపాలెం రైతుల నిరసన







**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 30**

మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం రైతులు సాగు చేసుకుంటున్న భూముల మధ్య అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వెంకటాద్రిపాలెం రైతులు నిరసన చేపట్టారు. ముందుగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలిపివేయాలని వినతి పత్రాన్ని గాంధీ కాళ్ళ ముందు ఉంచి మీరైనా న్యాయం చేయండి అని కోరారు. ఈ సందర్భంగా వెంకటాద్రిపాలెం రైతులు మాట్లాడుతూ రైతులు సాగు చేసుకుంటున్న భూముల మధ్య కొంతమంది వ్యాపారస్థులు మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాన్ని రెవిన్యూ అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని వాపోయారు. భూములు వద్దకు వెళ్లే గ్రావిల్ రోడ్డుని కూడా వ్యాపారస్తులు వదలలేదని దీంతో రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు అన్నారు. సబ్ కలెక్టర్ మా సమస్యల ఆలకించి మట్టి తవ్వకాల ప్రదేశాలను పరిశీలించి మట్టి తవ్వకాలను నిలిపివేయాలని కోరారు.

# నూతన వధువును ఆశీర్వదించిన ఇంటూరి రాజేష్



**వలేటివారిపాలెం పెన్ పవర్, ఏప్రిల్ 30**

మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో ముప్పా రవీంద్ర-హరిత కుమార్తె అఖిల వివాహ వేడుకకు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, చింతలపూడి మోహన్ రావు, అనుమోలు రాములు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 30 :**

చిలకలూరిపేట : మండలంలోని ఈవూరివారిపాలెం గ్రామంలో శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం నందు జరుగుతున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, మద్దుమల రవి, గట్టినేని రమేష్, పుటిగంటి వెంకటేశ్వర్లు, ధూళిపాళ్ళ పద్మ, గొట్టిపాటి బాబు, కేతినేని శ్రీహరి, నాగభైరు ఆంజనేయులు, కేతినేని శ్రీహరి ( కాటన్ ), ఈవూరి బ్రహ్మానందం, నాగభైరు సాంబశివరావు, దూళిపాళ్ళ శ్రీనివాసరావు, నాగభైరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు...

## డివైడర్ ఎక్కిన లారీ తప్పిన పెనుప్రమాదం




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 30 :**

యడ్లపాడు : కడప నుండి కోల్‌కోతాకు వెళ్తున్న బత్తాయిలోడు లారీ, యడ్లపాడు సమీపంలోకి రాగానే డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకున్నాడు. దీంతో అదుపు తప్పి లారీ నేరుగా డివైడర్ మీదికి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన ఈ ఘటనలో హైవే సెంట్రల్ డివైడర్‌పై ఏర్పాటు చేసిన ఇనుపకంచెతో పాటు లారీ ముందు భాగం తీవ్రంగా ధ్వంసమయ్యింది. అయితే అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడం స్థానిక ప్రజలు పెనుప్రమాదం తప్పిందంటూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వాహనాన్ని తొలగింపు చర్యలు చేపట్టి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. ప్రయాణాల్లో నిద్రమత్తు ప్రమాదాలకు కారణమవుతుందని, డ్రైవింగ్ చేస్తున్నవారు తరచూ విశ్రాంతి తీసుకోవాలని, అలసటలో వాహనం నడపొద్దని ఎస్ఐ టి శివరామకృష్ణ ప్రజలకు సూచించారు.

## టిడిపిలో చేరిన చీరాల మున్సిపల్ చైర్మన్

**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 30**

చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు బుధవారం అధికార పార్టీలో చేరారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు సమక్షంలో ఆయన టిడిపి కండువా కప్పుకున్నారు. శ్రీనివాసరావును వారు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్నెకంటి సుధాకర్ ,బాల తదితరులు పాల్గొన్నారు.





# అనాలోచిత నిర్ణయాలతో జగన్ రెడ్డి ప్రతీ వ్యవస్థను భ్రష్టుపట్టించారు - మంత్రి గొట్టిపాటి రవికుమార్

**రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 వేల వ్యవసాయ కనెక్షన్లు**

**భవిష్యత్తులో మరో 50 వేలు అందించేందుకు ప్రణాళికలు**

**అద్దంకిలో రెండు సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి గొట్టిపాటి**

**12 ఏళ్ల తరువాత అద్దంకిలో శాశ్వత అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన**







**పెన్ పవర్, ఏప్రిల్ 30,అద్దంకి:**

అనాలోచిత నిర్ణయాలతో జగన్ రెడ్డి ప్రతీ వ్యవస్థను భ్రష్టుపట్టిం చారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్ర మైన బుధవారం పలు కార్యక్రమాలకు మంత్రి గొట్టిపాటి శంఖుస్థాపనలు చేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. భవిష్యత్తులో మరో 50 వేల వ్యవసాయ కనెక్షన్లు అందించేందుకు ఇంధన శాఖ సిద్ధంగా ఉన్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. ఈ పర్యటనలో భాగంగా అద్దంకి నియోజకవర్గంలో మరో రెండు సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేశారు. సుమారు 11 కోట్ల తో నిర్మించనున్న ఈ రెండు సబ్ స్టేషన్లకు భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా వినియోగానికి తగినట్లు నాణ్యమైన విద్యుత్ ను అందించే దిశగా రెండు సబ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు అయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఇప్పటి వరకు అద్దంకిలో 1700 కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలను మార్చినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. రానున్న రోజుల్లో మరో 500 కొత్త విద్యుత్ స్తంభాలను అందుబాటులోకి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలను అమలు చేయలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నామని అన్నారు. అనాలోచిత నిర్ణయాలతో జగన్ రెడ్డి ప్రతీ వ్యవస్థను భ్రష్టుపట్టించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో, ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని నిర్మించేందుకు భూములు ఇచ్చిన రైతులను కూడా జగన్ ఇబ్బంది పెట్టినట్లు పేర్కొన్నారు. అమరావతి పూర్తి అయితే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దుర్మార్గపు ఆలోచనతో మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకం ఆడినట్లు స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు ఏ ప్రభుత్వం తీసుకొచ్చినా తరువాత వచ్చే ప్రభుత్వాలు వాటిని కొనసాగించాలని అన్నారు. నాడు సీనియర్ ఎన్టీఆర్ ప్రారంభించిన 2 రూపాయలకే కిలో బియ్యం ఇచ్చారన్నారు.ప్రభుత్వాలు మారినా ఇప్పటికీ అలానే కొనసాగుతుందని చెప్పారు. ఏపీ ప్రజల జీవనాడి పోలవరాన్ని కూడా రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డని ఆయన విమర్శించారు.

**శాశ్వత అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన...:** అద్దంకిలో శాశ్వత అగ్నిమాపక కేంద్రానికి రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకు శాశ్వత అగ్నిమాపక భవనం లేక స్థానికంగా ఉండే వ్యవసాయ మార్కెట్ యార్డులో అగ్నిమాపక సిబ్బంది తమ కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారని, దీనిని గమనించిన మంత్రి శాశ్వత భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి పూర్తి అనుమతులతో స్థానికంగా శింగరకొండ వద్ద అగ్నిమాపక భవనం కు బుధవారం నాడు శంకుస్థాపన చేశారు.

**ప్రధాని మోడీ సభ విజయవంతం చేయండి...:** అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బుధవారం పర్యటన చేశారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మే 2 తేదీన జరగనున్న అమరావతి పునర్నిర్మాణ సమావేశానికి అద్దంకి నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజల కోసం రవాణా, భోజన ఏర్పాట్లను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. వేసవి కాలం కారణంగా సభకు వచ్చే వారికి మంచినీరు ప్యాకెట్లను అందించడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లను కూడా అందించేలా స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు అధికారులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలా రెడ్డి అక్రమ గృహ నిర్బంధం ప్రజాస్వామ్యాన్ని మహిళా హక్కులను హరించి వేయడమే..

**చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 30**

చిలకలూరిపేట: రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అక్రమ గృహ నిర్బంధాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ ఖండించారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, మహిళా హక్కులను కాలరాస్తుందనడానికి షర్మిలా రెడ్డి అక్రమ గృహ నిర్బంధం ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలకు సంబంధించిన అంశం కనుక ఆంధ్ర బిజెపికి ప్రతిపక్షంగా ఉన్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు శ్రీమతి షర్మిల రెడ్డికి ఉందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏమాత్రం కూడా సహకరించకపోగా మొండి చేయి చూపిందన్నారు గత ఐదు సంవత్సరాల కాలంలో భారతీయ జనతా పార్టీకి పరోక్ష మిత్రులుగా ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల నిర్మాణం పేరుతో అమరావతి రాజధాని నిర్మాణ కార్యక్రమానికి విఘాతం కలిగించిందన్నారు. ఈ పరిస్థితుల్లో మరొకసారి రాజధాని శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న నరేంద్ర మోడీ రాజధాని నిర్మాణం తో పాటు విభజన హామీలన్నింటిని నెరవేరుస్తానని అమరావతిలో ప్రకటించ గలరా అని ప్రశ్నించారు. అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమం చెల్లి పెళ్లి ఘనంగా చేయాలి మళ్లీ మళ్లీ అన్న రీతిలో ఉంది తప్ప చిత్తశుద్ధితో రాజధాని నిర్మాణం పూర్తి చేయాలనే తలంపు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు గల రాజధాని నిర్మాణం చేపడతామని 2014లో ప్రకటించిన తెలుగుదేశం బిజెపి పార్టీలు అసలు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను అధోగతి పాలు చేశాయని విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రాంతీయ పార్టీల మద్దతుతో మనుగడ సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన కూడా మే రెండవ తేదీన జరుగనున్న రెండవసారి శంకుస్థాపన కార్యక్రమ వేదిక నుండి ప్రకటించాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర బిజెపికి ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలిని అక్రమ గృహ నిర్బంధానికి గురి చేయడం మహిళా హక్కులను హరించడమేనని ప్రభుత్వాల యొక్క విధానాలు సరిగా లేనప్పుడు సూచనలు చేయడం సలహాలు ఇవ్వడం విమర్శలు చేయడం రాజ్యాంగబద్ధంగా ప్రతిపక్ష పార్టీల యొక్క హక్కు అని ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచించాలని అన్నారు అక్రమ గృహ నిర్బంధాల ద్వారా కాంగ్రెస్ వాణిని అణచివేయాలనుకుంటే అందుకు పదింతలుగా ఉవ్వెత్తున ఎగసిపడే కెరటంలా ప్రజలలోకి ఎన్డీఏ కూటమి వైఫల్యాలను తీసుకువెళతామని మీకు తగిన గుణపాఠం చెబుతామని రాధాకృష్ణ హెచ్చరించారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన వేటపాలెం ఎస్సై







**వేటపాలెం,పెన్ పవర్,ఏప్రిల్ 30**

వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన అనుమతి పత్రాలు లేని వాహనాలు, నంబర్ ప్లేట్స్ తప్పుగా ఉన్న వాటిని, నంబర్ ప్లేట్స్ లేని వాహనాలను, త్రిబుల్ రైడింగ్ చేసే వారికి జరిమానా విధించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.

# డ్వాక్రా మహిళలకు కోరినంత రుణ

**స్వయం ఉపాధి రుణాలే కాక, ఇంటినిర్మాణానికి చేయూత : ప్రత్తిపాటి**

**బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్. కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఉచిత**







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 30**


చిలకలూరిపేట: శక్తియుక్తులే మహిళలకు మేలైన ఆభరణాలని, బంగారంపై ఎంతో మక్కువ చూపే స్త్రీలు... తమలో దాగిఉన్న పసిడిని మించిన ప్రతిభాపాటవాలకు పదును పెట్టి, నేర్చుకున్న విద్యల్లో రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. కుటుంబాలను చక్కదిద్దడంలో నిష్ణాతులైన మహిళలు, తమకు నచ్చిన వృత్తుల్లో కూడా అంతకంటే మిన్నగా అందరూ మెచ్చేలా ఎదగాలని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణంలోని సుభానీ నగర్ లోని ముస్లిం కమ్యూనిటీ హాల్ నందు రాష్ట్ర బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ కార్పొరేషన్లు సంయుక్తంగా మహిళలకోసం నిర్వహిస్తున్న కుట్టుమిషన్ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని మాజీమంత్రి బుధవారం ప్రారంభించారు. శిక్షణకు వచ్చిన మహిళలతో మాట్లాడిన ఆయన, త్వరలోనే కూటమి ప్రభుత్వం డ్వాక్రామహిళల రుణాల లక్ష్యాన్ని పెంచనుందని, స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలనుకునే మహిళలకు విరివిగా రుణాలు అందించాలనే ఆళోచన చేస్తున్నట్టు చెప్పారు. ఉపాధి మార్గాలే కాకుండా వ్యక్తిగత అవసరాలైన ఇళ్లనిర్మాణానికి కూడా రుణం అందించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేవారికి వడ్డీలపై రాయితీలు ఇవ్వడంతో పాటు, మరలా కోరినంత రుణం అందించే ఏర్పాట్లు చేస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అటువంటి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను తీర్చిదిద్దుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, శిక్షకురాలు అనితా భాయి, మహిళ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గృహ నిర్మాణానికి మట్టి తరలింపు నో అంటూ చెరువుల త్రవ్వకాలకు సై అంటున్న గూడూరు మండలం

# రెవిన్యూ యంత్రాంగం..!






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 30:**

గృహ నిర్మాణం చేపట్టే స్థలాన్ని మెరక చేసుకొనుటకు మట్టి తరలింపుకు నో అంటూ మట్టి మాఫియా త్రవ్వ మట్టి త్రవ్వకాలకు సై అంటున్న గూడూరు మండలం రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వం గృహ నిర్మాణాలకు అవసరమైన మట్టిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని ఒకచోట నుండి మరోచోటకి తరలించుకోవచ్చని తెలుపుతుండగా ఆయా మండలాల్లోనే రెవెన్యూ యంత్రాంగం అనుమతులు ఉంటేనే మట్టిని తరలించాలని చెబుతూ మరో పక్కన మట్టి మాఫియా కు ఎలాంటి ఆటంకం చేయకుండా సై అంటూ పెద్ద ఎత్తున త్రవ్వకాలు చేపట్టేందుకు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా గూడూరు మండల రెవెన్యూ యంత్రాంగం చేస్తున్న తీరు పేదలు ఇల్లు కట్టుకునేందుకు మెరక చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకు అనుమతులు ఇవ్వాలని రెవిన్యూ యంత్రాంగాన్ని కోరగా అనుమతులు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చి చెప్తున్నారు. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున మట్టి మాఫియా మట్టి త్రవ్వకాలను చేపడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పెడన నియోజకవర్గ పరిధిలోని గూడూరు మండలం పాత రామన్నపేటలో కూచిపూడి నుండి పెద్ద ఎత్తున టిప్పర్ల సహాయముతో మట్టిని తరలించి చెరువులను పూడ్చే పనులను చేపడుతున్నారు. కానీ వీటికి ఎలాంటి అనుమతులు అవసరం లేదంట ఎక్కడైనా మట్టి మాఫియా త్రవ్వకాలు చేపట్టుకోవచ్చు అనే గ్రీన్ సిగ్నల్ రెవెన్యూ యంత్రాంగం ఇస్తుందని ప్రజల నుండి గసగసలు వినిపిస్తున్నాయి. బుధవారం కొన్ని టిప్పర్లను రెవిన్యూ యంత్రాంగం అదుపులో తీసుకుని కార్యాలయం మధ్య ఉంచినారు. కానీ ఆ టిప్పర్లను సీజ్ చేసినారా లేక పైనేసి వదిలిపెడుతున్నారా అనే సమాధానం రెవిన్యూ యంత్రాంగాన్ని అడగగా వారికి ఇష్టం వచ్చినట్లు సమాధానం చెబుతూ వస్తున్నారు. కానీ ఆ టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందువలనంటే ఎలాంటి అనుమతులు లేకుండా గాని మట్టి త్రవ్వకాలను చేపట్టి మట్టిని తరలిస్తున్నారు. పెద్ద ఎత్తున టిప్పర్ల సహాయంతో తరలిస్తుంటే సంబంధించిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందే తప్ప ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించట్లేదు. పైకి జిల్లాలోని ఎక్కడ మట్టి త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదని అనుమతులు లేకుండా ఎవరైనా త్రవ్వకాలు చేపడితే చర్య తీసుకుంటామని చెబుతున్నారు. కానీ ఎక్కడ చూసినా మట్టి త్రవ్వకాలే పెద్ద ఎత్తున చేపడుతున్నారు. టిప్పర్ల సహాయంతో పెద్ద ఎత్తున మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అధికార యంత్రాంగం అడ్డుకున్న పట్టించుకోకుండా వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన వారు ఏ పని చేసినా మంచిదే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. మచిలీపట్నం మండల పరిధిలోనే చిన్నాపురంలో పెద్ద ఎత్తున మట్టి త్రవ్వకాలు చేపట్టి మట్టిని తరలిస్తున్నారు. వీటికి అనుమతులు ఉన్నాయని బయటికి చెప్తుండగా ఎలాంటి అనుమతులు లేవని తెలుస్తోంది. మరికొందరు చెరువులను పూడ్చే కార్యక్రమాన్ని రాజకీయ అండదండ్రులతో చేపడుతున్నారు. అక్కడికి వెళ్ళటానికి రెవెన్యూ యంత్రం సాహసించటలేదు. కారణం రాజకీయ పలుకుబడి పెత్తందారులు కావటమే కారణం రెవిన్యూ యంత్రాంగం మట్టి త్రవ్వకాలపై ప్రత్యేక దృష్టిని మలించి అన్ని మండలాల్లో అక్రమ త్రవ్వకాలు నిలుపుదల చేసి వారిపై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూద్దాం..." మరిన్ని విరాలు **"పెన్ పవర్ చంచికలో....**

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## కులధృవీకరణ పత్రాల కోసం

# నిరుద్యోగులు,విద్యార్థుల వెతలు

### ప్రభుత్వ ఆశయాన్ని తుంగలో తొక్కుతున్న వీఆర్వోలు..

### అంతులేని అలసత్వం వీఆర్వోలపై కొరవడిన అజామాషి...



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 30 :**

చిలకలూరిపేట : ఒకవైపు డీఎస్సీ లాంటి పరీక్షల సమయం, మరోవైపు విద్యార్థులు కొత్తగా పాఠశాలలో చేరే సమయం. ఈ సమయంలో కులధృవీకరణ, ఇతర ధృవీకరణ పత్రాల ఆవశ్యకత ఉంటుంది. ఈ పరిస్థితిని గమనించి ప్రజలకు ధృవీకరణ పత్రాలను వేగంగా అందుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినా, కొంతమంది వీఆర్వోల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది.

**ప్రభుత్వ ఆశయాన్ని తుంగలో తొక్కుతున్న వీఆర్వోలు**

స్కూళ్ళు, కాలేజీల్లో ప్రవేశాలకు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకునేందుకు కులధ్రువీకరణ పత్రాల అవసరం ఉంటుంది.కొంత కాలంగా శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయక పోవడంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ క్రమంలో అర్హులైన వారికి శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీ చేస్తామని ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఎవరైనా అర్హులు ఉంటే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా, ఏపీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అక్కడక్కడే కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారని తెలిపారు. కాని వాస్తవంలో ప్రభుత్వ ఆశయాన్ని కొంతమంది వీఆర్వోలు తుంగలో తొక్కుతున్నారని ప్రజల విమర్శిస్తున్నారు.

**వీఆర్వోలపై అజామాషి కరువు**

పాత కుల ధృవీకరణ పత్రం, విద్యాసర్టిఫికెట్లు, ఇతర అంశాల ప్రాతిపదికన గ్రామ, వార్డు సచివాలయాలు, మీ-సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు పరిశీలించి వీఆర్వోలు ధృవీకరణ పత్రాలు జారీచేయాల్సి ఉంటుంది. అయితే పట్టణ పరిధిలో ఉన్న వీఆర్వోలపై అజమాషి లేకపోవడం, వారు ఎక్కడ ఉంటారో తెలియకపోవడం, నిర్లక్ష్యం కారణంగా ధృవీకరణ పత్రాల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని ప్రజలు వాపోతున్నారు. పట్టణ పరిధిలో ఉన్న 28 సచివాలయ పరిధిలో ఉన్న వీఆర్వోలు వార్డు సచివాలయాల్లో,లేదా తహశీల్దార్, మున్సిపాలిటీలో అందుబాటులో ఉండాలి. కాని వీరిపై ఇటు మున్సిపాలిటీ నుంచి, రెవెన్యూ అధికారుల నుంచి అజామాషి కరువ్వడంతో ధృవీకరణ కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ఒకవేళ వీఆర్వో అందుబాటులో లేకపోతే మరో వీఆర్వో దరఖాస్తుల పరిశీలించి ధృవీకరణ పత్రం కోసం సంతకం చేసినా, సంబంధిత వార్డు వీఆర్వో లాగిన్ ఓపెన్ చేసి ధృవీకరణ పత్రం జారీచేస్తేనే పత్రం చేతికి అందుతుంది. అంటే పూర్తిగా ఆయా వార్డుల పరిధిలోని దయాదక్ష్యాలపై ఆధారపడి, వారు అడిగినంత ఇచ్చుకుంటేనే ధృవీకరణ పత్రం అందుకునే వీలు ఉంటుంది. ప్రస్తుతం కుల ధృవీకరణ, ఇతర ధృవీకరణ పత్రాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని కొంతమంది వీఆర్వోల అలసత్వం, నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# పేటలో సాదాసీదాగా మున్సిపల్ సమావేశం

### ఉగ్రదాడిలో అశువులు బాసిన పర్యాటకులకు సంతాపం..

### తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం..












**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 30**

చిలకలూరిపేట : చిలకలూరిపేట పట్టణంలోని మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో బుధవారం నాడు చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మున్సిపల్ సమావేశం సాదాసీదాగా ముగిసింది. సమావేశం మొదలై కౌన్సిల్ సభ్యుడు బేరింగ్ మౌలాలి ప్రతిపాదన మేరకు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి లో అశువులు బాసిన వారికి సంతాపంగా రెండు నిమిషం మౌనం పాటించారు.అనంతరం ఎజెండాలోని 37 అంశాలను ఆమోదించారు. అనంతరం అనేక అంశాలపై సభ్యులు ప్రస్తావించారు. బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో బస్ షల్టర్లు ఏర్పాటు చేయడంపై హర్షం ప్రకటించారు. ఈ అంశంపై పలు సూచనలు చేశారు. పట్టణంలోని కేబీరోడ్డుతో పాటు మిగిలిన ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించాలని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శిలాఫలాకాలు ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీరు రంగు మారి వస్తుందని అధికారుల దృష్టికి తెచ్చారు. వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పండరీపురంలో సైతం తాగునీటి సమస్య తలెత్తడం శోచనీయమని, ఇదే అంశంపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. మరోవైపు మున్సిపాలిటి పరిధిలో భారీ వృక్షాలు నరికివేస్తున్నారని దీనిపై అధికారులు ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.

**మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు మాట్లాడుతూ...**

తాగునీటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు,డీఈఈ అబ్దుల్ రహీంలు తెలిపారు. పట్టణంలో ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్య ఉన్నట్లు ఫిర్యాదు వస్తే వెంటనే స్పందిస్తున్నట్లు వెల్లడించారు. కుళాయిల ద్వారా నీటి సరఫరా నిలిచిపోతే 4 ట్యాంకర్లు ఎల్లప్పుడు సిద్దంగా ఉంచినట్లు తెలిపారు.చెట్ల నరికివేత విషయంపై కమిషనర్ స్పందిస్తూ గతంలో గాంధీపార్కులో టేకు చెట్టు ను పొరపాటును అప్పట్లో లీజుకు తీసుకున్న నర్సరీ వారు కొట్టి వేశారని, దాన్ని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుందన్నారు. విశ్వనాధ థియేటర్ ఎదురు ఉన్న దశాబ్దాల నాటి రావి చెట్టును కొట్టివేసిన వారి గురించి విచారణ జరుగుతుందని,అనంతరం వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అనంతరం టీడీపీ పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో నిబంధనలు అతిక్రమించి, కాల్వల మార్గాలను మార్చి నిర్మాణం చేసిన కట్టడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఓల్డ్ బ్యారన్ నగర్‌లో పనిచేసేవారు మేకులు అక్కడే వదిలివేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ మున్సిపల్ సమావేశాల్లోనే కాకుండా తమ తమ వార్డుల సమస్యలను కౌన్సిల్ సభ్యులు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**తాగునీటి సమస్యలు పరిష్కరిస్తున్నాం...**

చిలకలూరిపేట మున్సిపాలిటీలో నీటి సమస్యను తీర్చటమే తన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు అన్నారు. సమస్య తెలిసిన వెంటనే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని, ట్యాంకులు కూడా రెడీగా ఉన్నాయని ట్యాంకుల ద్వారా నీటికి అందిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

**మున్సిపల్ డి ఈ రహీం మాట్లాడుతూ..**

పట్టణంలో లీకల సమస్య ఎక్కువగా ఉన్నప్పటికీ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, సకాలంలో నీటిని అందిస్తున్నామని, సమస్య తీవ్రమైనది అయితే ఇప్పటికే ట్యాంకర్ల ద్వారా పలు ప్రాంతాలకు నీరు దశలవారీగా సరఫరా చేసి నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మిగతా ప్రాంతాల్లో కూడా నీటి సమస్యను పరిశ్రమంచేందుకు అన్ని రకమైన చర్యలు చూసుకుంటున్నామని తెలిపారు. వాటర్ ప్యూరిఫికేషన్ పద్ధతిలో ప్రతిరోజు బ్లీచింగ్ మిక్స్ చేసి నీటిని వదులుతున్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నమని తెలిపారు.

# రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు...

### స్థలాల సందర్శన... యడ్లపాడు లో ఏర్పాటుకు జిల్లా శాఖల అధికారులు..

### ప్రజలకు ఆహారం,నీటి సదుపాయాల కల్పనకు ప్రణాళిక..

### ఎస్పీ కంచి శ్రీనివాసరావు నేతృత్వంలో పరిశీలిన..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 30 :**

యడ్లపాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 2న జరిగే అమరావతి సభ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేయనున్న కార్యక్రమానికి ఏర్పాట్లు ఊపందుకున్నాయి. బుధవారం జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావుతో పాటు పలువురు జిల్లాస్థాయి అధికారులు యడ్లపాడు గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేట నుంచి వచ్చే ప్రజల కోసం 369 బస్సులను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు.ఈ బస్సుల ప్రయాణికులకు ఆహార, మంచినీటి సౌకర్యాల కోసం యడ్లపాడు మండలంలోని మూడు ప్రాంతాలను పరిశీలించగా, హైవే వంతెన పక్కన (చిలకలూరిపేట వైపు) ఉన్న స్థలం అనుకూలంగా ఉండడంతో అక్కడే ఏర్పాట్లు ఖరారు చేశారు.మండలంలోని 23 గ్రామాలకు చెందిన ప్రజలకు వారి గ్రామాల్లోనే ఆహారం సిద్ధం చేసి బస్సుల్లో అందించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం ఆయా ఏర్పాట్లు పలు శాఖలు సమన్వయంతో విజయవంతం అయ్యేలా జిల్లాఅధికారుల బృందం ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.ఇందులో భాగంగా బుధవారం జిల్లా అధికారుల బృందం యడ్లపాడు గ్రామాన్ని సందర్శించింది. పోలీసు, మార్కెటింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన అధికారులతో ఫుడ్ పాయింట్‌ను నోట్ చేశారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు, డీఆర్ఓ మురళి, మార్కెటింగ్ ఏడి సూర్యప్రకాశ్‌రావు, యడ్లపాడు,నాదెండ్ల తహసీల్దార్లు, ఏవీ రమణ, యడ్లపాడు డీటీ అనురాధ, ఎంపీడీవో హేమలతాదేవి, స్వరూపారాణి, ఈవోపీఆర్డీ షేక్ జాకీర్‌హుస్సేన్, అర్బన్‌సీఐ టి.రమేష్, యడ్లపాడు, రూరల్ ఎస్ఐలు టి.శివరామకృష్ణ, జి.అనిల్‌కుమార్, వీఆర్వో కేవీ చారి, మండల టిడిపి అధ్యక్షుడు సాయి బాబు మరియు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న సర్వే


**విజయవాడ, ఏప్రిల్ 30, పెన్ పవర్:** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతోంది. ప్రభుత్వం పాలనతో పాటు సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు నేరుగా ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. అయినా కొంతమంది ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావడం లేదు. తాజాగా విలువడిన ఓ సర్వే ఈ విషయాన్ని చెబుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈసారి కూటమి కచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందని చెప్పిన సర్వే నిపుణుల్లో ప్రవీణ్ పుల్లట ఒకరు. ఆయన చెప్పిన అంచనాలు ఎన్నికల్లో దాదాపు నిజమయ్యాయి. దీంతో కూటమి ఘనవిజయం సాధించింది. అయితే ఇప్పుడు అదే ప్రవీణ్ పుల్లట కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపై సంచలన ట్వీట్ చేశారుకూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చాలామంది పనితీరు ఆశాజనకంగా లేదని ఇప్పటికే పలుమార్లు ట్వీట్ల రూపంలో తన సర్వే అంశాలను వెల్లడించారు ప్రవీణ్ పుల్లట. అయితే తాజా గణాంకాల ప్రకారం ఈసారి 41 మంది కూటమి ఎమ్మెల్యేలకు మళ్లీ టిక్కెట్ రాదని.. వచ్చినా ఓడిపోతారని సోషల్ మీడియాలో సంచలన ట్వీట్ చేశారు. దీంతో ఇది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనున్న తరుణంలో మరిన్ని సంచలన విషయాలు బయటపెడతానంటూ

ప్రవీణ్ పుల్లట మరో ట్వీట్ చేశారు. 92 శాతం వన్ టైం ఎమ్మెల్యేలు మొదటిసారి.. చివరిసారి అంటూ మరో కామెంట్ కూడా పెట్టారు. అయితే ఇది ఎవరి గురించి అన్న విషయం మాత్రం చెప్పలేదు. అయితే ప్రవీణ్ పుల్లట త్వరలో మరిన్ని అంశాలు బయట పెడతారా? లేకుంటే హింట్స్ తో సరి పెడతారా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.ఏపీలో కూటమిఅంతులేని మెజారిటీతో గెలిచింది. 164 అసెంబ్లీ

సీట్లతో ఏకపక్ష విజయం సాధించింది. అయితే ప్రభుత్వం ప్రజల అంచనాలకు చేరుకోలేకపోతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంకా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం, అటు పాలన సైతం సజావుగా సాగకపోవడం వంటి కారణాలతో ప్రభుత్వం పై అసంతృప్తి ఉంది. కానీ ఏడాది పాలన కూడా పూర్తి కాకపోవడంతో అది వ్యతిరేకత కు టర్న్ కాలేదు. అయితే ఎన్నికలకు ముందు కూటమికి అనుకూలంగా ఉండే ప్రవీణ్ పుల్లట సర్వే.. ఇప్పుడు వ్యతిరేకంగా మారడం మాత్రం మూడు పార్టీల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదన్న విమర్శలు వస్తున్న తరుణంలో సీఎం చంద్రబాబు కఠిన చర్యలకు ఉపక్రమించాలన్న డిమాండ్ వినిపిస్తోంది2024 ఎన్నికల్లో చాలామంది కొత్తవారికి అవకాశం ఇచ్చారు. దాదాపు 80 నుంచి 100 మంది కొత్తగా ఎన్నికైన వారే. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు చంద్రబాబు. ప్రజలు బాధ్యతతో ఈ విజయాన్ని కట్టబెట్టారని.. దీనిని నిలుపుకోవాల్సిన అవసరం ఉందని కూడా చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎమ్మెల్యే పై ఉందని తేల్చి చెప్పారు. అటు తర్వాత కూడా వర్క్ షాపులు నిర్వహించి మరి చాలా అంశాలపై గట్టిగానే హెచ్చరికలు పంపారు. అయినా సరే కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలిలో మార్పు రావడం లేదు. మరి ఈ సర్వే తోనైనా జాగ్రత్త పడతారా? లేదా? అన్నది తెలియాలి.

# అంతు చిక్కని కమల వ్యూహం

**ఏలూరు, ఏప్రిల్ 30, పెన్ పవర్:**ఇతర రాష్ట్రాలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కొత్త పంథాను ఎంచుకుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అంతే కాదు వారికి పదవులను కేటాయించడంలోనూ ముందుంటున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోమాత్రం పూర్తి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత కొన్నేళ్ల నుంచి బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే పట్టు బిగించుకోవడానికి, పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అంతే కాకుండా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని బలమైన సంకేతాలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం క్యాడర్ లోకి పంపే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నేతలను కూడా పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కట్టబెడుతుండటం చర్చనీయాంశమైంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణను తీసుకుంటే అక్కడ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చినప్పటికీ ఆమెకు పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమించడమే కాకుండా తర్వాత పార్లమెంటు టిక్కెట్ కూడా ఇచ్చారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఎంపీ సీటును కేటాయించారు. అదే మాదిరిగా టీఆర్ఎస్ లో సుదీర్ఘకాలం ఉండి వచ్చిన ఈటల రాజేందర్ కు కూడా ప్రాధాన్యత ఇస్తూ పార్లమెంటుకు ఎన్నికయ్యేలా చర్యలు తీసుకుంది. కాకపోతే తెలంగాణలోనూ కేంద్ర మంత్రి పదవులు మాత్రం పార్టీని నమ్ముకున్న వారికే ఇచ్చింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తొలి నుంచి బీజేపీలో కిందిస్థాయి నుంచి పనిచేసి వచ్చిన వారికి అవకాశం కల్పించింది. రాజ్యసభ స్థానం కూడా సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణ్ కు ఇచ్చింది. తమిళనాడులో కూడా అన్నాడీఎంకే నుంచి వచ్చిన నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన పురంద్రీశ్వరికి, కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక మంత్రి పదవుల విషయానికి వచ్చే సరికి పార్టీలో కొత్తగా చేరిన




వారికి కాకుండా బీజేపీ సిద్ధాంతాలను నమ్మిన వారికి అందలం ఎక్కించారు. రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు. అలాగే కేంద్ర మంత్రి పదవి కూడా నరసాపురం నుంచి తొలి సారి ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేశారు. ఈ నిర్ణయాలన్నీ పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపగా కూటమి లోని మిత్ర పక్షాలే ఒకింత ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న... తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి కూడా ఎవరికీ తెలియని పేరున్న నేతను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడిగా నేడు బీజేపీకి చెందిన పాక వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. భీమవరానికి చెందిన పాక వెంకట సత్యనారాయణను అనూహ్యంగా బీజేపీ ఎంపిక చేసింది. పాక వెంకట సత్యనారాయణ బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎంపిక చేయడంతో బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నట్లయింది. పాక వెంకట సత్యానారాయణ ఎంపిక తో బీజేపీ స్ట్రాటజీఏందో అర్థమవుతుంది. బీజేపీ చాలా ముందు చూపుతో ఇలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

# గ్రాండ్ గా గ్రౌండ్ ప్లానింగ్...

**విజయవాడ, ఏప్రిల్ 30, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పనిచేసినా చాలా పకడ్బందీగా చేస్తారు. ఆయన డ్రీమ్ ప్రాజెక్టును లాంచ్ చేయడానికి ఎప్పుడైనా గ్రాండ్ గానే ప్లాన్ చేస్తారు. దానివల్ల ప్రచారంతో పాటు హైప్ క్రియేట్ అవుతుందని, దాని వల్ల రాష్ట్రానికి ఎంతో ఉపయోగముంటుందని చంద్రబాబు భావిస్తారు. ఇప్పటి వరకూ పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనూ ప్రతి పనికీ రాజకీయాన్ని జోడించి తనకు కీర్తి ప్రతిష్టల స్థాయిని మరింత పెంచేలా చంద్రబాబు డిజైన్ చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇప్పటికీ హైదరాబాద్ ఐటీ రంగంలో అభివృద్ధి చెందిందని అన్నా, నేటికీ హైదరాబాద్ అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జించి పెట్టే ప్రాంతంగా తీర్చిదిద్దింది ఎవరన్నా ప్రత్యర్థులు సయితం చంద్రబాబు వైపు వేళ్లు చూపించాల్సిందే.సంపద పెరుగుతుందని... అదే చంద్రబాబు నాయుడు కోరుకునేది. కావాల్సింది. అందుకే తాజాగా అమరావతి రాజధాని పునర్మిరాణ పనుల ప్రారంభం పేరిట చంద్రబాబు చేస్తున్న హడావిడి వెనక కూడా అంతే బలీయమైన ఆకాంక్ష ఉందంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని పనులకు శంకు స్థాపనలు చేసి వెళ్లిన తర్వాత ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ధరలు మరింత పెరుగుతాయని ఆయనకు తెలుసు. నిర్మాణ పనులు ప్రారంభమయిన తర్వాత ఇక్కడ ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు వచ్చి రియల్ వ్యాపారం ఊపందుకుని



ప్రభుత్వానికి అదనంగా సంపదను సమకూర్చుకోవాలంటే ఆ మాత్రం రిస్క్ తీసుకోక తప్పదు. వాస్తవానికి అయితే మరో ఏ ముఖ్యమంత్రి అయినా రాజధాని పునర్నిర్మాణ పనులు పేరిట ఇంత పెద్ద స్థాయిలో సభను ఏర్పాటుచేయరు. కానీ చంద్రబాబు ఆలోచన మాత్రం వేరుగా ఉంటుంది. అమరావతి కల సాకారమయితే తన పేరు చిరస్థాయిగా మిగిలిపోతుందన్న భావనతో ఆయన ఒక్కొక్క అడుగూ ముందుకు వేస్తున్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ రావడంతో కొంత హైప్ రావడమే కాకుండా ఈ కార్యక్రమంతో చంద్రబాబుకు తన ఇమేజ్ కూడా మరింత పెరుగుతుందని తెలుసు.

పరోక్షంగా ప్రభుత్వానికి కూడా సంపద చేకూరుతుందని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో అనేక సంస్థలు కూడా అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయని చంద్రబాబు ఆశిస్తున్నారు. . అమరావతి పునర్నిర్మాణం పేరుతో ఖర్చు పెట్టే ప్రతి పైసా రాష్ట్రానికి అంతే వేగంగా తిరిగి వస్తాయని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకోసమే కొంత ఆర్భాటమైనా తాను అనుకున్నది చేసి తీరాలన్న పట్టుదలతో చంద్రబాబు ఉన్నారు. ఒకటి కాదు..రెండు కాదు.. లక్షల కోట్ల రూపాయలు ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమాన్ని కలగలుపుతూ తీసుకెళ్లేది చంద్రబాబు మాత్రమేనని ఇప్పటికే ప్రజలు నమ్ముతారు. ఆ నమ్మకం చెక్కు చెదరకుండా ఉండేందుకే చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణ పనుల కు శంకుస్థాపన కార్యక్రమానికి భారీగా ప్లాన్ చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. మరొక వైపు దేశంలోనే అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరగడం ఖాయమని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఆలోచనలు గ్రౌండ్ అయితే మాత్రం గ్రాండ్ సక్సెస్ అయినట్లేనని అనుకోవాల్సి ఉంటుంది.

## సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు

**వియవాడ, ఏప్రిల్ 30, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. వేల సంఖ్యలో అనర్హులను గుర్తిస్తున్నారు. వికలాంగుల పెన్షన్లలో ఇప్పటి వరకు 65వేల మంది అనర్హులను గుర్తించారు. పెన్షన్ల తనిఖీ పూర్తయ్యేనాటికి ఈ సంఖ్య మరింత పెరుగనుంది.ఏపీలో సామాజిక పెన్షన్ల తనిఖీలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనర్హులకు పెన్షన్లు చెల్లిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో ఏపీ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ల తనిఖీ చేపట్టింది. వికలాంగులకు రూ.6 వేల నుంచి రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులు వాటిని దక్కించుకుంటున్నారు.ఏపీప్రభుత్వం అందిస్తోన్న సామాజిక పెన్షన్లను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పొందుతున్నవారి డొంక కదులుతోంది. గత మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక పెన్షన్లను వైద్య బృందాలతో తనిఖీ చేయిస్తోంది. ఈ క్రమంలో బోగస్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారిని పెద్ద సంఖ్యలో గుర్తించారు.ఏపీలో నెలకు రూ.6 వేలు నుంచి రూ.15వేల వరకు సామాజిక పెన్షన్లను చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో తొలిదశలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న వారిలో అనర్హులను గుర్తించి వాటిని తొలగించారు.రెండో దశలో మార్చి నుంచి రూ.6 వేల పెన్షన్ పొందుతున్న వారికి క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించిన అనర్హులను తొల గిస్తున్నారు. శారరీక వైకల్యంలో భాగంగా అయిదు విభ్షాగాల్లో ప్రతి నెల 8లక్షల మందికి రూ.6 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్ర వరి నుంచి ఆరోగ్య శాఖ, సెర్ప్ అధికారుల బృందాలు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. లబ్దిదారులను ఎంపిక చేసిన ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం సూచించింది.మొత్తం పెన్షనర్లలో 4లక్షల మంది ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న వారున్నారు. మిగిలిన వారిలో ఈఎన్టీ, కంటి చూపు లోపం, మానసిక వైకల్యం ఇతర సమస్యలున్న వారున్నారు.ఇప్పటి వరకు 3 లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేయగా వారిలో సుమారు 65 వేల మంది అనర్హులను గుర్తించారు. పది వేల మందికి వైకల్యం ఉన్నా.. పెన్షన్ పొందే స్థాయిలో శారీరక వైకల్యం లేదు.శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో అనర్హులుఅధికంగా ఉన్నట్లు గుర్తించారు. నెల్లూరు, అనంత పురం, కర్నూలు, తిరు పతి జిల్లాల్లో అనర్హులు పట్టుబడుతున్నారు.అంగవైకల్యం, మానసిక, ఈఎన్టీ సమస్యలున్న వారికి నవంబర్ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నెలకు రూ.15 వేల పెన్షన్ పొందే 24,091 మందిలో 7,256 మంది అనర్హులను గతంలోనే గుర్తించారు. మిగిలిన 70% లో 31.29% మంది రూ.6వేల పెన్షన్‌కు మాత్రమే అర్హత ఉంది.తక్కువ వైకల్యం ఉన్న వారికి 40శాతానికి పైగా వైకల్యంగా నమోదు చేయడంతో వారికి రూ.6వేల పెన్షన్ లభిస్తోంది.

## అనంతపురంలో 'అమ్మ రాజీనామా' కథ.. 'పాపకు ఏమీ కాని ఓ తల్లి' లేఖ

**అనంతపురం , ఏప్రిల్ 30, పెన్ పవర్:** అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి.అనంతపురంలోని విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కారాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అలాగే అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

## నేను చావాలని కొంతమంది కోరుకుంటున్నారు: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

- మొదటి పేజి తరువాయి

ఆవేదన వ్యక్తం చేశారు బొలిశెట్టి. ఎవరి దయాదాక్షిణ్యాలతో తాను గెలవలేదని.. ప్రజామోదంతో నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందానని అన్నారు. బొలిశెట్టి వ్యాఖ్యలు ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో చర్చనీయాంశం అయ్యాయి.ఒకరి త్యాగం వల్ల తనకు ఎమ్మెల్యే టికెట్ దక్కలేదని.. మూడు పార్టీలు కలిసి తనకు అధికారాన్ని కట్టబెట్టాయని అన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని.. కొంతమంది అధికారులను భయపెట్టి బెదిరిస్తున్నారని అన్నారు బొలిశెట్టి. అధికారులను కాపాడుకోవడం ఎమ్మెల్యేగా తన బాధ్యత అని అన్నారు. తాడేపల్లి నియోజకవర్గాన్ని మరో పిఠాపురం చేస్తామని కొంతమంది అంటున్నారని.. తానేమీ చేతికి గాజులు తొడుక్కొని కూర్చోలేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు బొలిశెట్టి శ్రీనివాస్.తాను స్థలాలు, పొలాలు పూడ్చలేదని.. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పారు. ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తను కూడా తాను ఇబ్బంది పెట్టడం లేదని అన్నారు. ఎమ్మెల్యేగా తనకు గౌరవం ఇవ్వాలని కోరారు బొలిశెట్టి శ్రీనివాస్. బొలిశెట్టి వ్యాఖ్యలతో కూటమి నాయకుల మధ్య విభేదాలు, సమన్వయ లోపం మరోసారి బయటపడ్డాయి. బొలిశెట్టి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి.

## హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు... స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న సీపీఐ నారాయణ

- మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందాల పోటీలు నిర్వహించడం ద్వారా పవిత్రమైన స్త్రీ జాతిని అవమానిస్తున్నారని నారాయణ ఆరోపించారు. "అందాల పోటీ అంటే స్త్రీలను నడిరోడ్డు మీద వేలం వేయడం కాదా? ఇది సరైన పద్ధతి కాదు. ఇలాంటి పోటీలు నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి లేదు" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.25 కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వాలు మహిళలను స్వయం శక్తితో జీవించేలా ప్రోత్సహించాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని నారాయణ సూచించారు. అందాల పోటీల పేరుతో స్త్రీల గౌరవాన్ని కించపరచడం సరికాదని, ఈ పోటీలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి, పది మందికి ఉపాధి కల్పించేందుకు సొంత వ్యాపారం ప్రారంభించడాన్ని ఆయన అభినందించారు. మహిళలు ఇలా స్వయం ఉపాధి వైపు రావడాన్ని ప్రోత్సహించాలే తప్ప, అందాల పోటీలతో వారిని అపవిత్రం చేయకూడదని నారాయణ హితవు పలికారు. తన మేనకోడలు అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని... కానీ, అది తప్పు అని అన్నారు.

## చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజలకి మరణాలు తప్పవు

- మొదటి పేజి తరువాయి

నాస్తికుడిగా గతంలోనే చెప్పారని తెలిపారు. 2014లో చంద్రబాబు హయాంలోనే 40 ఆలయాలను కూల్చివేశారని, అయినా బీజేపీ ఆయనను సమర్థించడం విడ్డూరంగా ఉందని ఆమె విమర్శించారు. గతంలో జరిగిన గోదావరి పుష్కరాల తొక్కిసలాట, తిరుపతిలో జరిగిన తొక్కిసలాట, గోవుల మృతి వంటి ఘటనలు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే జరిగాయని లక్ష్మీపార్వతి అన్నారు. ఎవరు ఎలా పోయినా ఫర్వాలేదు, తమ దోపిడీ తమకు ముఖ్యం అన్నట్లుగా ప్రస్తుత ప్రభుత్వ వైఖరి ఉంది అని ఆమె విమర్శించారు. సింహాచలం ఘటనకు సంబంధించి గోడ నిర్మాణంపై ప్రశ్నిస్తూ, "మూడు రోజుల క్రితం గోడ కట్టడమేంటి? ముందే ఎందుకు నిర్మించలేదు? అవినీతిపరులకు పనులు అప్పగించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి" అని ఆమె ఆరోపించారు.అర్హత లేని వ్యక్తులు అధికారంలోకి వస్తే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయని లక్ష్మీపార్వతి అన్నారు. సింహాచలం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. తిరుమలలో గతంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై చేపట్టిన విచారణ ఏమైందని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# రింకూను రెండు సార్లు చెంపపై కొట్టిన కుల్దీప్.. ఢిల్లీ స్పిన్నర్‌పై ఫ్యాన్స్ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు జట్ల ప్లేయర్లు సరదాగా మాట్లాడుకోవడం సహజం. కొంతమంది స్నేహితులు, సహచరులు వేరు వేరు జట్లకు ఆడినప్పుడు మ్యాచ్ తర్వాత తమ అనుభవాలను పంచుకుంటూ సంతోషంగా కనిపిస్తారు. ఆ క్షణం మ్యాచ్ గురించి మర్చిపోయి ఒకరికొకరు ఎంతో సాన్నిహిత్యంగా ఉంటారు. ఇక యువ ప్లేయర్లు అయితే సీనియర్ ఆటగాళ్ల దగ్గర విలువైన సలహాలు తీసుకుంటూ ఉంటారు. అయితే కొని సార్లు అత్యుత్సాహం వలన కొన్ని అనర్థాలు తప్పవు. అలాంటి సంఘటన ఒకటి ఐపీఎల్ 2025లో చోటు చేసుకుంది. ఐపీఎల్ 2025 లో భాగంగా మంళవారం (ఏప్రిల్ 29) ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో కుల్దీప్ యాదవ్ రింకూ సింగ్‌ను చెంపదెబ్బ కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ను 14 పరుగుల తేడాతో ఓడించి ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మ్యాచ్ తర్వాత ప్లేయర్లందరూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఆటగాళ్లు కుల్దీప్, రింకూ మాట్లాడుకుంటూ కనిపించారు. మధ్యలో కుల్దీప్ యాదవ్ రింకూ సింగ్ ను చెంపకు పెట్టి గట్టిగా బాదాడు. అప్పటి వరకూ నవ్వుతూ కనిపించిన రింకూ.. కుల్దీప్ చెంప దెబ్బ ధాటికి ఒక్కసారిగా ఫేస్ మార్చేశాడు. కొంచెం కోపం.. కొంచెం బాధగా ముఖం పెట్టాడు. వెంటనే మరోసారి కుల్దీప్ చెంపకు పెట్టి కొట్టడంతో ఈ విషయాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఒక అభిమాని రింకును కుల్దీప్ అగౌరవపరిచాడని ఆరోపించగా.. మరొక అభిమాని " చైల్డిష్ బిహేవియర్" చేయొద్దని హెచ్చరించాడు. "ఇది సరదాగా సాగిన సంఘటనలా కనిపించడం లేదు. రింకు నవ్వినట్లు కనిపించకపోగా షాక్ అయ్యాడు. కుల్దీప్ యాదవ్ తనను నిరాశపరిచింది" అని మరొక అభిమాని అన్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే వరుస ఓటముల తర్వాత తీవ్ర ఒత్తిడిలో ఉన్న కేకేఆర్.. ఎట్టకేలకు మంగళవారం (ఏప్రిల్ 29) ఢిల్లీ క్యాపిటల్స్ పై 14 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ లో సమిష్టిగా రాణించడంతో పాటు బౌలింగ్ లో సునీల్ నరైన్ కీలక దశలో మూడు వికెట్లతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులకు పరిమితమైంది.

# టీమిండియాను దెబ్బ కొట్టడానికి దిగ్గజ బౌలర్‌ను సంప్రదించిన ఇంగ్లాండ్ క్రికెట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో జరగనున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఇంగ్లాండ్ చాలా సీరియస్ గా తీసుకుంది. ఓ వైపు భారత జట్టు ఐపీఎల్ ఆడుతూ బిజీగా ఉంటే.. మరోవైపు ఇంగ్లాండ్ ఇప్పటి నుంచే సేరీడ్స్ ఎలా గెలవాలనే వ్యహాలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఒక దిగ్గజ బౌలర్ ను రంగంలోకి ధింపనున్నట్టు సమాచారం. సొంత గడ్డపై ఇంగ్లాండ్ తమ దేశంలో భారత్ పై ఆధిపత్యం చెలాయించడానికి న్యూజిలాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌతీని బౌలింగ్ కన్సల్టెంట్‌గా పరిశీలిస్తోంది. ఆండర్సన్ స్థానంలో ఈ కివీస్ పేసర్ కు బాధ్యతలు అప్పగించాలని చూస్తుంది. 2024 లో ఇంగ్లాండ్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే వీడ్కోలు పలికిన వెంటనే ఇంగ్లాండ్ జట్టు జేమ్స్ ఆండర్సన్‌ను కన్సల్టెంట్ రోల్ కోసం సంప్రదించగా అండర్సన్ అంగీకరించాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం అండర్సన్.. ఇంగ్లాండ్ డొమెస్టిక్ టోర్నీ లంకాషైర్ తరపున అన్ని ఫార్మాట్లలో ఆడతానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ కారణంగానే అండర్సన్ భారత్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ కు ఇంగ్లాండ్ కన్సల్టెంట్‌గా ఉండట్లేదు. సౌథీ గత ఏడాది నవంబర్ 15 న తన రిటైర్మెంట్ విషయాన్ని అధికారికంగా ప్రకటించాడు. 2008 లో న్యూజిలాండ్ తరపున అరంగేట్రం చేసిన సౌథీ 16 ఏళ్ళ పాటు కివీస్ ఫాస్ట్ బౌలింగ్ దళానికి నాయకత్వం వహించాడు. కివీస్ తరపున ఈ కివీస్ పేసర్ 107 టెస్టుల్లో ఆడాడు. 201 ఇన్నింగ్స్ లో 391 వికెట్లు పడగొట్టాడు. 5 వికెట్ల ఘనతను 15 సార్లు తీసుకున్నాడు. న్యూజిలాండ్ తరపున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసుకున్న రెండో బౌలర్ గా నిలిచాడు. భారత్ తో జరగబోయే 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ తో ఇంగ్లాండ్ తమ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-2027 సైకిల్‌ను ప్రారంభించనుంది.లీడ్స్‌లోని హెడ్డింగ్లేలో జూన్ 20 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని మిగతా నాలుగు టెస్టులకు ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ ఓవల్ వేదికలు కానున్నాయి. 2021-22 చివరిసారిగా భారత్ ఇంగ్లాండ్ లో పర్యటించింది. ఈ సిరీస్ 2-2 తో సమంగా ముగిసింది. గత ఏడాది ప్రారంభంలో ఇంగ్లాండ్, భారత్ చివరిసారిగా టెస్ట్ సిరీస్ ఆడాయి.

# కుర్రాళ్లను పంపనున్న బీసీసీఐ: 2026 ఆసియా క్రీడలకు క్రికెట్.. వేదిక ఎక్కడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్‌లో వచ్చే ఏడాది జరిగే ఆసియా క్రీడల్లో క్రికెట్ కొనసాగనుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. సోమవారం (ఏప్రిల్ 28) ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా , ఐచి-నగోయా క్రీడల నిర్వాహక కమిటీ మధ్య జరిగిన సమావేశంలో క్రికెట్ ఆసియా గేమ్స్ లో కొనసాగనున్నట్టు అధికారులు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. 2026 ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 4 వరకు జరుగుతాయి.టీ20 ఫార్మాట్ లో ఆసియా క్రీడల్లో క్రికెట్ జరగనుంది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి సీనియర్లు ఆసియా గేమ్స్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. బీసీసీఐ యంగ్ ఇండియాను ఈ టోర్నీ కోసం పంపనుంది. ప్రస్తుతం భారత క్రికెట్ లో ఎంతో మంది టాలెంటెడ్ ఆటగాళ్లున్నారు. భారత బి జట్టును పంపినా గోల్డ్ మెడల్ సాధించడం పక్కాగా కనిపిస్తుంది. 2023 ఆసియా క్రీడల్లో భారత జట్టు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో భారత్ కు గోల్డ్ మెడల్ తీసుకొచ్చింది. 2028 లో జరగబోయే ఒలింపిక్స్ కు మాత్రం అన్ని జట్లు పాల్గొంటాయి కాబట్టి ప్రధాన జట్టు బరిలోకి దిగనుంది. 2010లో తొలిసారిగా ఆసియా క్రీడల్లో క్రికెట్ ఆడారు. ఆ తర్వాత, 2014లో కూడా క్రికెట్ కొనసాగింది కానీ 2018లో తొలగించబడింది. 2022లో హువాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడల సమయంలో క్రికెట్ మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది. 2023 ఆసియా క్రీడల్లో సైతం క్రికెట్ ను జరిపారు. నిన్నటివరకు క్రికెట్ ను ఉంచాలా లేదా అనే విషయంలో అనిశ్చితి ఉన్నపటికీ.. తాజాగా ఈ విషయంపై ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా శుభవార్త చెప్పింది. మహిళా విభాగంలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకొని అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచింది. 2023 ఆసియా క్రీడల్లో ఇండియా ఫైనల్లో శ్రీలంకను ఓడించి డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. మెన్స్ క్రికెట్ లో బంగ్లాదేశ్, శ్రీలంక, ఇండియా ఒక్కోసారి గోల్డ్ మెడల్ గెలుచుకున్నాయి. జపాన్ మూడు క్రికెట్ వేదికలను సిద్ధం చేస్తోంది. ఒసాకాలోని కైజుకా క్రికెట్ గ్రౌండ్, సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్, సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్ 2 స్టేడియాల్లో మ్యాచ్ లు జరనున్నాయి.



# కుంభమేళాలో పూసలమ్మే అమ్మాయేనా?

ప్రయాగ్‌రాజ్ కుంభమేళా చాలా మెరుపుల్ని పరిచయం చేసింది. అలాంటి ఒక మెరుపు ఈ పూసలమ్మే అమ్మాయి. ఈ భామ పరిచయం అవసరం లేదు. మోనాలిసా తన పేరు.. పేరుకు తగ్గట్టే సమ్మోహన రూపంతో కట్టి పడేసిన ఈ పూసలమ్మాయికి దేశవ్యాప్తంగా గొప్ప ఫాలోయింగ్ ఏర్పడింది. కుర్రాళ్లు వెంటపడి విసిగించేంతగా తన అందంతో కవ్వించింది మోనాలిసా. పూసలు, దండలు అమ్మే ఈ అమ్మాయి వెంట బోయ్స్ పిచ్చెక్కి తిరిగారు. పలువురు దర్శకనిర్మాతలు మోనాలిసాకు తమ సినిమాల్లో అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు. మోనాలిసా యూట్యూబ్ ఇంటర్వ్యూలు సంచలనంగా మారాయి. ఎట్టకేలకు మోనాలిసా తన తొలి సినిమాలో నటిస్తోందని వార్తలు వచ్చాయి. తాజా వీడియోలలో మోనాలిసా రూపు రేఖలు గుర్తు పట్టలేనంతగా మారిపోవడంతో ఇప్పుడు అందరూ ఆశ్చర్యపోతున్నారు. కట్టిపడేసేంతగా మేకోవర్‌తో ఆశ్చర్యపరుస్తోంది. అంతేకాదు ఈ మేకోవర్ తర్వాత మోనాలిసా గుర్తించలేనిదిగా కనిపిస్తోంది. అయితే ఈ మార్పునకు కారణం.. మేకప్ ఆర్టిస్ట్ మొహ్సినా అన్సారీ. మోనాలిసా రూపురేఖల్ని మార్చే విధంగా తనను అద్భుతంగా డిజైన్ చేసిన ఫోటోలు వీడియోలను షేర్ చేయగా అవి అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. మోనాలిసా చీరల్లో పూర్తిగా గ్లామరస్‌గా కనిపించింది. ఒక క్లిప్‌లో మోనాలిసా వధువుగా దుస్తులు ధరించి, ఆకుపచ్చ పచ్చలతో అలంకరించుకుని, భారీ ఆభరణాలతో, సాంప్రదాయ ఎరుపు పెళ్లి లెహంగాను ధరించి కనిపించింది. ఈ రూపం చూడగానే ఆమె ఈమేనా? అని ఆశ్చర్యపోయేంత సర్ ప్రైజ్ ని ఇచ్చింది. మరోసారి మోనాలిసా కొత్త రూపం వెబ్ లో హాట్ టాపిగ్గా మారింది. వైరల్ గర్ల్ మోనాలిసా మోడలింగ్ సహా సినిమాల్లో అవకాశాలు అందుకుని పెద్ద స్థాయికి ఎదిగేస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.



అనన్య నాగల్లా తన అద్భుతమైన హాలీ లుక్‌ను పంచు కుంది



మీనాక్షి చౌదరి పింక్ చీర మరియు అధునాతన ఆభరణాలలో స్టన్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com